మరిన్ని కథనాల కోసం యూట్యూబ్‌లో ప్రసారమవుతున్న మీ SREECHAKRA NewsTVని వీక్షించవచ్చు. ప్లీజ్, సబ్‌స్క్రైబ్, లైక్.




https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY

సంపుటి 10 | సంచిక 252 | కర్నూలు | ఆదివారం అక్టోబర్ 12 2025

పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi

విలేకరులు కావలెను
శ్రీచక్ర
ఆంధ్రప్రదేశ్-తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాల్లోని అన్ని జిల్లాలు, తాలూకా, మండలాల్లో శ్రీచక్ర తెలుగు దినపత్రికలో SREECHAKRA NewsTV లో వార్తల సేకరణకు విలేకరులు కావలెను. జర్నలిస్టుగా రాణించాలనుకునేవారికి అవకాశం.. ఆసక్తి గల వారు ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు.
మీ..
డాక్టర్ హరినాథరెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్
9848334101
8333000509







కర్నూలు:అక్టోబర్ 12. భారత ప్రధాని నరేంద్ర మోడీ మరోసారి ఆంధ్రప్రదేశ్‌లో పర్యటించనున్నారు.ప్రధాని మోడీ ఈ నెల 16వ తేదీన ఉమ్మడి కర్నూలు జిల్లా పర్యటన ఖరారు అయ్యింది.దీనికి సంబంధించిన పూర్తి షెడ్యూల్ విడుదల చేశారు.ఏపీ పర్యటన కోసం 16న ఉదయం 7.50కి ఢిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో బయల్దేరనున్నారు ప్రధాని ఉదయం 10.20కి కర్నూలు ఎయిర్‌పోర్ట్‌కి చేరుకుంటారు.ఇక, 10.25కి ప్రత్యేక హెలికాప్టర్‌లో కర్నూలు ఎయిర్‌పోర్ట్ నుంచి సున్నిపెంట హెలిప్యాడ్‌కు బయల్దేరనున్నారు.ఉదయం 11.05 గంటలకు సున్నిపెంట చేరుకుని అక్కడి నుంచి ఉదయం 11.10కి రోడ్డు మార్గంలో శ్రీశైలం భ్రమరాంబ గెస్ట్ హౌస్ చేరుకుంటారు.11.45కి భ్రమరాంబ మల్లికార్జున స్వామిని దర్శించుకుంటారు.మధ్యాహ్నం 12.45కి భ్రమరాంబ గెస్ట్ హౌస్ చేరుకొని 1.25కి సున్నిపెంటకు బయల్దేరనున్నారు.ఇక,మధ్యాహ్నం 1.40కి సున్నిపెంట హెలిప్యాడ్ నుంచి నన్నూరు హెలిప్యా?డ్ చేరుకుంటారు. మధ్యాహ్నం 2.30 రాగమయూరి గ్రీన్ హిల్స్ వెంచర్ కు చేరుకొని శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తారు.సాయంత్రం 4.00 గంటల వరకు బహిరంగ సభలో పాల్గొంటారు.4.15కి రోడ్డు మార్గంలో నన్నూరు హెలిపాడ్‌కు చేరుకొని హెలికాప్టర్‌లో 4.40కి కర్నూల్ ఎయిర్‌పోర్ట్‌కు చేరుకుని అక్కడి నుంచి ఢిల్లీ బయల్దేరి వెళ్లడంతో ప్రధాని మోడీ ఏపీ పర్యటన ముగియనుందవి ఇక,అక్కడి నుంచి బయల్దేరి రాత్రి 7.15కి ఢిల్లీ చేరుకోనున్నారు

## రైతుల శ్రేయస్సు కోసం లెక్కలేనన్ని సంస్కరణలు తెచ్చాం.. ప్రధాని మోదీ



న్యూఢిల్లీ: రైతులకు కేంద్రంలోని గత కాంగ్రెస్ ప్రభుత్వం చేసేందేమీ లేదని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. 2004 నుంచి 2014 వరకూ యూపీఏ ప్రభుత్వం కేంద్రంలో అధికారంలో ఉన్నప్పుడు వ్యవసాయరంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. అయితే బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గత 11 ఏళ్లుగా రైతుల అభివృద్ధి, స్వయం సమృద్ధికి ఎన్నో చర్యలు తీసుకుందని వివరించారు. న్యూఢిల్లీలోని అగ్రికల్చరల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌లో శనివారంనాడు జరిగిన ప్రత్యేక కృషి ప్రోగ్రాంలో ప్రధాని మాట్లాడుతూ, గత నెలలో అమల్లోకి వచ్చిన జీఎస్‌టీ సంస్కరణతో రైతులకు, దేశంలోని గ్రామీణ రంగానికి మరింత ప్రయోజనం చేకూరిందని చెప్పారు.రైతుల ఆదాయం పెంచేందుకు, పంటల సాగు వ్యయం తగ్గించేందుకు గత పదేళ్లుగా ఎన్డీయే ప్రభుత్వం ఎరువులపై రూ.13 లక్షల కోట్ల సబ్సిడీ ఇచ్చిందని మోదీ చెప్పారు. యూపీఏ పదేళ్లలో రూ.5 లక్షల కోట్లు మాత్రమే సబ్సిడీగా ఇచ్చిందన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ఎప్పటికప్పుడు వ్యవసాయరంగానికి ప్రభుత్వం బాసటగా నిలుస్తోందని చెప్పారు. గత ప్రభుత్వాలకు వ్యవసాయంపై ఎలాంటి విజన్ లేదని విమర్శించారు. వ్యవసాయరంగానికి సంబంధించిన వివిధ శాఖలు ఇష్టారీతిలో వ్యవహరించడం వల్ల దేశంలోని వ్యవస్థాయ వ్యవస్థ బలహీనమవుతూ వచ్చిందన్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిలో మార్పులు చేస్తూ విత్తనాల దగ్గర నుంచి మార్కెట్ వరకూ రైతులకు ప్రయోజనాలు చేకూరే లెక్కలేనని సంస్కరణలు తెచ్చామని చెప్పారు.దేశ వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతులు దాదాపు రెట్టింపయ్యాయని, ఆహారధాన్యాలు, పళ్లు, కాయగూరల ఉత్పత్తి సుమారు 90 మిలియన్ మెట్రిక్ టన్నులకు పెరిగిందని, గతంలో ఇది 64 మిలియన్ మెట్రిక్ టన్నులుగా ఉండేదని చెప్పారు. 2014 నుంచి తేనె ఉత్పత్తి రెట్టింపు అయిందని అన్నారు. అభివృద్ధి భారతాన్ని కోరుకుంటే ప్రతి రంగంలోనూ ఇండియా బలపడాల్సి ఉంటుందన్నారు. ఏవో కొన్ని సాధించినంత మాత్రాన తృప్తి పడిపోరాదని సూచించారు. వెనుకబడిన ప్రాంతాలపై దృష్టి పెట్టినప్పుడే గణనీయమైన ఫలితాలు ఉంటాయన్నారు. ఇవాళ యాస్పిరేషనల్ జిల్లాల్లో ప్రసూతి మరణాలు తగ్గాయని, చైల్డ్ హెల్త్ మెరుగైందని, విద్యాప్రమాణాలు పెరిగాయని చెప్పారు. దీంతో ఈ జిల్లాలు ఇతర జిల్లాల కంటే మెరుగైన రీతిలో దూసుకెళ్తున్నాయని, ఈ మోడల్ ఆధారంగా వ్యవసాయంలో వెనుకబడిన 100 జిల్లాలను అభివృద్ధి చేసేందుకు దృష్టి సారించామని, ఇందువల్ల అవి మరింత మెరుగైన జిల్లాలుగా మారనున్నాయని చెప్పారు.

## ఆ విధంగా స్థానిక ఎన్నికలు నిర్వహించుకోవచ్చు: హైకోర్టు

హైదరాబాద్: రిజర్వేషన్లు 50% దాటకుండా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించుకోవచ్చని హైకోర్టు తెలిపింది. బిసి రిజర్వేషన్లపై హైకోర్టు గురువారం స్టే విధించగా ఆ ఉత్తర్వుల పూర్తి వివరాలు అర్ధరాత్రి అందుబాటులో వచ్చాయి. గడువు తీరిన స్థానిక సంస్థలకు పాత విధానం ప్రకారం రిజర్వేషన్లు 50% దాటకుండా ఎన్నికలు నిర్వహించుకోవచ్చని వివరించింది. పెంచిన 17% సీట్లను ఓపెన్ కేటగిరీగా నోటిఫై చేసి ఎన్నికలు జరుపుకోవచ్చని వెల్లడించింది. దీంతో ఎన్నికల నిర్వహణపై ప్రభుత్వం తదుపరి మంత్రివర్గ సమావేశంలో నిర్ణయం తీసుకోనుంది. జాతీయ వార్తలు క్రీడా పరికరాలు సినిమా రివ్యూ బ్లాగులు



టెక్ ట్రెండ్స్ సినిమా వార్తలు తెలంగాణ వార్తాపత్రికలు చందా ఈ-పేపర్ చందా జాబ్ నోటిఫికేషన్స్ జ్యోతిష్య సేవలు ఫోటోగ్రఫీ పరికరాలు స్థానిక ఎన్నికల నోటిఫికేషన్‌ను నిలిపివేస్తూ హై కోర్టు గురువారం సంచలన నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. ఈ ఎన్నికలలో బిసిలకు రిజర్వేషన్ల శాతాన్ని పెంచుతూ రాష్ట్ర ప్రభు త్వం జారీ చేసిన జీవో 9 పై స్టే విధించింది. దీంతో బిసి రిజర్వేషన్లపెంపుపై నెల కొన్న ఉత్కంఠకు హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులతో తాత్కాలికంగా తెరపడింది.

## బజారురౌడీలా పేర్నినాని తీరు.. మూల్యం చెల్లించుకోక తప్పదన్న మంత్రి

విజయవాడ, అక్టోబర్ 11: మాజీ మంత్రి పేర్నినానిపై మంత్రి కొల్లు రవీంద్ర తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. బందరులో ఓటమికి పేర్ని నాని మతిస్థిమితం కోల్పోయి బజారు రౌడీలా ప్రవర్తిస్తున్నారని మండిపడ్డారు. ఒకప్పుడు ప్రజా ప్రతినిధి అనే విచక్షణ మరిచి పశువు కంటే హీనంగా వ్యవహరిస్తున్నారని ఫైర్ అయ్యారు. కల్తీ మద్యం కేసులోనే పేర్ని నాని అరెస్టై జైలుకెళ్లిన సంగతి మరిచారా అని ప్రశ్నించారు. బందరులో తెలుగుదేశం నాయకుల్ని తాను కంట్రోల్ చేస్తున్నా కాబట్టి పేర్ని నాని ఇష్టారీతిన ప్రవర్తిస్తున్నారని అన్నారు. సీఎం చంద్రబాబు తమకు నేర్పిన క్రమశిక్షణ కారణంగానే తెలుగుదేశం శ్రేణులు సంయమనం పాటిస్తున్నారని వెల్లడించారు.టీడీపీ నాయకులు ఎక్కడ కంట్రోల్ తప్పుతారో అనే భయంతో వారిని రోజూ సముదాయించాల్సి వస్తోందన్నారు. ఇదే తీరు కొనసాగితే పేర్ని నాని తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. టీడీపీ శ్రేణులతో తన్నులు తిని సానుభూతి పొందాలని పేర్ని నాని భావిస్తున్నాడేమో అంటూ ఎద్దేవా చేశారు. పేర్ని నాని ఆగడలపై న్యాయ సలహా తీసుకుని చట్టపరంగా ముందుకెళ్తున్నామన్నారు. అతని అసత్య ప్రచారాలపై పరువు నష్టం దావా కూడా వేస్తున్నామని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు.

**కల్తీ మద్యంపై...**మొలకల చెరువు కల్తీ మద్యంపై పూర్తి విచారణ జరుగుతోందని తెలిపారు. 20 మందిలో 14 మందిని అరెస్టు చేశామని.. జనార్ధన్‌ను కూడా కష్టడిలోకి తీసుకున్నామన్నారు. కల్తీ మద్యానికి లింక్‌లో ఉన్న వైన్ షాపును సీజ్ చేశామని తెలిపారు. బెంగళూరు, ఏపీ రాష్ట్రాలలో నాలుగు టీంలు పెట్టామని.. ప్రతీ షాపుకు క్లియర్ ఇన్‌స్ట్రక్షన్లు ఇచ్చామని మంత్రి కొల్లు రవీంద్ర వెల్లడించారు.



## రాహుల్‌కు నోబెల్ శాంతి బహుమతి..!: కాంగ్రెస్ నేత



న్యూఢిల్లీ, అక్టోబర్ 11: వెనిజులాలాలూ శాంతి ప్రక్రియ నెలకొల్పే క్రమంలో ప్రజాస్వామ్య హక్కుల కోసం అలుపెరగని పోరాటం చేసిన ప్రతిపక్ష నేత, కార్యకర్త మరియా కొరినా మచాడో నోబెల్ బహుమతికి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ప్రపంచవ్యాప్తంగా ఆమెపై ప్రశంసల వర్షం కురుస్తోంది. అయితే ఆమెకు లోక్‌సభలో ప్రతిపక్ష నేత, ఎంపీ రాహుల్ గాంధీకి సారూప్యత ఉందని కాంగ్రెస్ పార్టీ నేత సురేంద్ర సింగ్ రాజ్‌పుట్ అభిప్రాయ పడ్డారు.వెనెజువెలాలో ఆమె ప్రజాస్వామ్య హక్కుల కోసం పారాటం చేస్తే.. భారత్‌లో రాజ్యాంగాన్ని రక్షించేందుకు రాహుల్ గాంధీ పోరాటం చేస్తున్నారని స్పష్టం చేశారు. ఆయన సైతం ఈ శాంతి బహుమతికి అర్హుడని తెలిపారు. ఉత్తరప్రదేశ్‌లోని రాయ్‌బరేలి లోక్ సభ స్థానం నుంచి ఆయన గెలుపొందారన్నారు. ఈ మేరకు శనివారం కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి సురేంద్ర సింగ్ రాజ్‌పుట్ తన ఎక్స్ ఖాతా వేదికగా వెల్లడించారు. ప్రస్తుతం ఈ పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

**రాజ్యాంగంపై దాడంటూ..**ప్రధాని నరేంద్ర మోదీతోపాటు బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని అంతం చేసేందుకు కుట్రలు చేస్తోందని రాహుల్ గాంధీ విమర్శిస్తున్నారు. వివిధ సందర్భాల్లో పలు వేదికపై నుంచి ఆయన ఈ తరహా విమర్శలు సంధిస్తున్నారు. అలాగే ప్రజల ప్రజాస్వామ్య హక్కులతోపాటు భారత రాజ్యాంగాన్ని సైతం రక్షించేందుకు తాను యుద్ధం చేస్తున్నట్లు ఇప్పటికే పలుమార్లు రాహుల్ గాంధీ ప్రకటించిన విషయం విదితమే.

## కాలుష్య నియంత్రణ చర్యలు వేగవంతం చేయాలి.. పవన్ కల్యాణ్ ఆదేశాలు



అమరావతి,అక్టోబరు11: కాలుష్య నియంత్రణ మండలి అధికారులతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సమీక్ష సమావేశం నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఈ సమీక్షలో కాకినాడ జిల్లా యంత్రాంగం పాల్గొంది. ఉప్పాడ తీర ప్రాంతంలో కాలుష్య నియంత్రణ అంశాలపై దిశానిర్దేశం చేశారు పవన్ కల్యాణ్.కాకినాడ జిల్లాలో ఉన్న పారిశ్రామిక కాలుష్యం, మైనింగ్ మూలంగా తలెత్తుతున్న కాలుష్య ఇబ్బందులపై చర్చించారు. కాకినాడలో చేపట్టిన మత్స్యకారులతో మాట.. మంతిలో మత్స్యకారులు ప్రస్తావించిన అంశాలు, వారి సందేహాలపై పీసీబీ నుంచి వివరాలు తీసుకున్నారు పవన్ కల్యాణ్. పొల్యూషన్ ఆడిట్‌కి అనుసరించాల్సిన విధివిధానాలపై చర్చించారు. కాకినాడ జిల్లాతోపాటు గోదావరి జిల్లాల్లో ఉన్న కాలుష్య పరిస్థితులు, పర్యావరణ పరిరక్షణపై వివరాలు అడిగి పవన్ కల్యాణ్ తెలుసుకున్నారు.

# సంపాదకీయం

## మహాశాస్తా, శాస్తి చేయవా...

శబరిమల బంగారం వ్యవహారంలో మరో కీలక మలుపు చోటు చేసుకుంది. శబరిమల ఆలయ గర్భగుడిలో ఉండే అత్యంత పురాతన యోగదండం, దశాబ్దాల నాటి రుద్రాక్షమాల అదృశ్యమైనట్లు వెల్లడైంది. 2018లో ఈ వస్తువులను బంగారు పూత పూయించడానికి తరలించినప్పటికీ, అవి తిరిగి ఆలయానికి చేరలేదని సమాచారం. ఆలయ బోర్డు సభ్యుల కథనం ప్రకారం, యోగదండం బంగారు పూత కోసం తీసుకెళ్లిన తర్వాత, కొత్త యోగదండం వచ్చినప్పటికీ పాతది మాయమైంది.ప్రస్తుతం శబరిమల అయ్యప్ప క్షేత్రానికి సంబంధించిన ఓ వివాదం కేరళాలో నడుస్తోంది. అయ్యప్ప స్వామికి సంబంధించి కిలోల కొద్ది బంగారం మాయమవ్వడంతో ఈ విషయం కాస్త కేరళ రాష్ట్రంలోనే కాదు దేశవ్యాప్తంగా సంచలనంగా మారింది. అయితే తాజాగా అయ్యప్ప క్షేత్రంలోని బంగారం మాయం అవ్వడం గురించి కొన్ని సంచలన విషయాలు బయటికి వస్తున్నాయి. ఇందులో భాగంగా ఇప్పుడు మనం ఓ విషయం గురించి చూద్దాం. 2019లో కేరళలోని అయ్యప్ప స్వామి గర్భగుడిలో ఉండే ద్వారపాలక విగ్రహాలకు బంగారం పూత పూయాలని వాటిని బయటకు తీశారు. అయితే ఆ సమయంలో మళ్ళీ గుడిలో పెట్టే సమయంలో దాదాపు నాలుగు కిలోల బంగారం మాయమైంది అనే విషయం వెలుగులోకి రావడంతో ఇది కాస్త హైకోర్టులోకి వెళ్ళింది. దాంతో పూర్తి జాబితా రెడీ చేయాలి అని మాజీ న్యాయమూర్తిని అక్కడి సర్వోన్నత న్యాయస్థానం నియమించింది. అయితే ఈ కేసు హైకోర్టులో ఉండగానే ఈ ఏడాది హైకోర్టులో ఉండగానే హై కోర్ట్ కి చెప్పకుండానే మళ్లీ విగ్రహాలు బంగారం పూత కోసం బయటికి తీశారు. అయితే ఈ వివాదం ఇలా కొనసాగుతున్న వేళ తాజాగా నేషనల్ మీడియా సంస్థలు స్టింగ్ ఆపరేషన్ నిర్వహించగా.. ఇందులో కొన్ని సంచలన విషయాలు బయటపడ్డాయి. అప్పట్లో మలయాళ నటుడు జయరాం ఇంట్లోకి పూజ నిర్వహించడం కోసం ఆ విగ్రహాలను తరలించారు అనే విషయం బయటపడింది.అయితే బంగారం పూత కోసం తీసిన ఆ విగ్రహాలను నేరుగా షాప్ కి తీసుకెళ్లకుండా కొన్ని ప్రైవేట్ ఆలయాలకు, వివిధ ప్రదేశాలకు తరలించి పూజలు నిర్వహించారు. మలయాళ నటుడు జయరాం ఇంట్లో పూజ కోసం విగ్రహాలని తరలించగా ఆ తర్వాత విగ్రహాలను శబరిమల తీసుకెళ్లారు. ఆ సమయంలో బంగారు కవచాలను జయరాం ఇంట్లో పూజలో పెట్టారు. మళ్ళీ పూజ అయిపోయాక శబరిమలకు తరలించారు. ఇలా విగ్రహాలను నేరుగా షాప్ కి కాకుండా ప్రైవేటు ప్లేసులకి వివిధ ప్రదేశాలకు ఎందుకు తరలించారు అనే అనుమానం వ్యక్తం అవుతుంది. గుడిలోని ద్వారపాలకులు, పీఠాలపై ఉన్న బంగారు పూతను టీడీబీ అధికారులు రహస్యంగా తీసేశారని శబరిమల ప్రత్యేక కమిషనర్ కేరళ హైకోర్టుకు నివేదించడంతో ఈ మొత్తం వ్యవహారం మొదలైంది. సెప్టెంబర్ 7న మరమ్మత్తుల కోసం చెన్నైకి పంపినట్లు ఆయన కోర్టుకు తెలిపారు. అయితే 2019లో ఇలాగే మరమ్మత్తు చేసినప్పుడు కూడా బంగారం బరువులో తేడాలు వచ్చాయి. దీంతో కేరళ హైకోర్టు ఈసారి స్వయంగా విచారణ మొదలుపెట్టింది. విచారణలో తెలిసిన విషయాలు అందరినీ ఆశ్చర్యపరిచాయి. 1.5 కిలోల బంగారం వాడిన ప్లేట్లను ౹ఆః రికార్డుల్లో 'రాగి పలకలు' అని తప్పుగా రాశారు. కానీ 1999లో ఆ క్లాడింగ్ కోసం 1.5 కిలోల బంగారం ఉపయోగించారనే వాస్తవాన్ని టీడీబీ దాచిపెట్టింది. శబరిమల సన్నిధానంలోని ముఖ్య భాగాలకు 1998లో విజయ్ మాల్యాకు చెందిన యునైటెడ్ బ్రూవరీస్ గ్రూప్ మొత్తం 30.291 కిలోల బంగారాన్ని స్పాన్సర్ చేసింది. ఇందులో ద్వారపాలకుల క్లాడింగ్‌కు 1.564 కిలోల బంగారం వాడారు. ద్వారపాలకుల మరమ్మత్తులు సన్నిధానంలోనే జరగాలని ౹ఆః నిబంధనలు చెప్తున్నప్పటికీ, వాటిని మరమ్మత్తుల కోసం ఉన్నికృష్ణన్‌కు అప్పగించి చెన్నైకి పంపడం వివాదాస్పదంగా మారింది. 2019లో వస్తువులను అందుకున్న ఉన్నికృష్ణన్, వాటిని మరమ్మత్తు సంస్థకు పంపడానికి ముందే ఒక నెల రోజులు తనవద్దే ఉంచుకుని, చెన్నై, బెంగళూరులో నిధుల సేకరణ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో నటుడు జయరామ్ కూడా పాల్గొన్నారు. 2019లో మరమ్మత్తు తర్వాత తిరిగి వచ్చిన వస్తువుల బరువులో ఏకంగా 4.5 కిలోల బరువు తగ్గింది. కానీ బోర్డు దీన్ని పట్టించుకోలేదు. హైకోర్టు విచారణలో ట్రావెన్ కోర్ బోర్డు నిర్లక్ష్యం, అక్రమాలు బయటపడ్డాయి. 1.5 కిలోల బంగారం వాడిన ప్లేట్లను ౹ఆః తమ రికార్డుల్లో 'రాగి పలకలు'గా తప్పుగా నమోదు చేసింది. 1999లో ఆ క్లాడింగ్ కోసం 1.5 కిలోల బంగారం ఉపయోగించారనే వాస్తవాన్ని బోర్డు ఉద్దేశపూర్వకంగా దాచిపెట్టింది. 1998లో విజయ్ మాల్యాకు చెందిన యునైటెడ్ బ్రూవరీస్ గ్రూప్, సన్నిధానంలోని ముఖ్య భాగాలకు మొత్తం 30.291 కిలోల బంగారాన్ని విరాళంగా ఇచ్చింది. ఇందులో ద్వారపాలకుల క్లాడింగ్‌కు 1.564 కిలోల బంగారం వాడారు. 4.5 కిలోల బంగారం మాయం వెనుక మిస్టరీద్వారపాలకుల మరమ్మత్తులు ఆలయ సన్నిధానంలోనే జరగాలనే ౹ఆః నిబంధన ఉన్నప్పటికీ, వాటిని మరమ్మత్తుల కోసం ఉన్నికృష్ణన్ అనే వ్యక్తికి అప్పగించి చెన్నైకి పంపడం వివాదాస్పదమైంది. 2019లో వస్తువులను అందుకున్న ఉన్నికృష్ణన్.. మరమ్మత్తు సంస్థకు పంపడానికి ముందే ఒక నెల రోజులు తనవద్దే ఉంచుకుని, చెన్నై, బెంగళూరులో నిధుల సేకరణ కార్యక్రమాలను నిర్వహిం చారు. ఆ ఏడాది మరమ్మత్తు తర్వాత తిరిగి వచ్చిన వస్తువుల బరువులో ఏకంగా 4.5 కిలోల బరువు తగ్గింది. ఈ భారీ తేడా ను కూడా బోర్డు పట్టించుకోలేదు.

## తిరుమల తరహాలోనే శ్రీశైలం మహాక్షేత్రాన్ని అభివృద్ధి చేయాలి

### బీజేపీ నేత డాక్టర్ ఏలూరి విజ్ఞప్తి..



మార్కాపురం అక్టోబర్ 11 శ్రీ చక్రమార్కాపురంహిందూధర్మపరిరక్షణకు, సనాతన ధర్మ విలువలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్న ఎన్డీఏ కూటమి ప్రభుత్వం.. దక్షిణ భారతంలోనే అతిపెద్ద శైవక్షేత్రంగా ప్రసిద్ధి పొందిన శ్రీశైల మహాక్షేత్రాన్ని, తిరుమల తిరుపతి దేవస్థానం తరహాలో అత్యున్నత స్థాయిలో అభివృద్ధి చేయాలని ప్రభుత్వాన్ని అభ్యర్థించారు బీజేపీ నేత డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి.. శ్రీశైల క్షేత్రంకేవలంఆంధ్రప్రదేశ్కుగర్వకారణం మాత్రమే కాక, భారతీయ ఆధ్యాత్మిక వారసత్వానికి ప్రతీక అని తెలిపారు. ఈ పవిత్ర క్షేత్ర అభివృద్ధి ద్వారా హిందూ ఆధ్యాత్మిక వైభవం మరింత పెరుగుతుందని పేర్కొన్నారు.. ప్రధాని శ్రీ. నరేంద్ర మోదీ గారి సత్సంకల్పంతో దేశవ్యాప్తంగా పుణ్యక్షేత్రాల అభివృద్ధి వేగంగా జరుగుతోందని.. ఈ క్రమంలో శ్రీశైల మహాక్షేత్రాన్ని కూడా మరింత అభివృద్ధి పరచాలని కోరారు.. శ్రీశైల మల్లన్న స్వామి దర్శనానికి దేశంలోని అన్ని రాష్ట్రాల నుంచి భక్తులు వస్తారని.. అందువలన ఇక్కడ రహదారులను మరింత అభివృద్ధి చేయాలన్నారు.. అందులో ముఖ్యంగా దోర్నాల, శ్రీశైలం రహదారిని మరింత విస్తరించాలని విజ్ఞప్తి చేశారు.. నడక దారిన వచ్చే భక్తులు ఎక్కువశాతం దోర్నాల నుంచే శ్రీశైలం చేరుకుంటారు కాబట్టి ఈ మార్గం మధ్యలో ఒక ఆసుపత్రి కడితే భక్తులకు ఉపయోగం ఉంటుందన్నారు.. అలాగే దోర్నాలలో ప్రభుత్వ ఆసుపత్రిని మరింత మెరుగుపరచాలని కోరారు.. ఉజ్జయిని మహాకాళ్, కాశీ విశ్వనాథ్ కారిడార్‌లాగా శ్రీశైల క్షేత్రంలో కూడా ఒక కారిడార్‌ను అభివృద్ధి చేయాలని ఇందుకోసం అవసరమయ్యే 5 వేల ఎకరాల భూమిని డీనోటిఫై చేసి ఇస్తే బాగుంటుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. దోర్నాల -శ్రీశైలం మధ్యలో వేలాది మంది గిరిజనులు నివసిస్తున్నారు.. వారు కాలేజీ చదువులు చదువుకోవాలంటే దోర్నాల లేదా సున్నిపెంట వెళ్లాల్సి వస్తుంది.. కనుక ఈ ప్రాంతంలో ఒక జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాల ఏర్పాటు చేసినట్టయితే గిరిజనుల అభివృద్ధికి మరింత దోహదం చేసినట్టవుతుందన్నారు.. అలాగే శ్రీశైల మహా క్షేత్రంలో కొత్త క్యూకాంప్లెక్స్ నిర్మాణం, కొత్త ప్రసాదాల తయారీ పోటు నిర్మాణం, సామూహిక అభిషేక మండప నిర్మాణం వంటి అభివృద్ధి కార్యక్రమాలు చేస్తే శ్రీశైలం మరింతగా అభివృద్ధి చెందుతుందన్నారు ఏలూరి రామచంద్రారెడ్డి.

## చంద్రబాబు ఆశీస్సులతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తా

**-15 ఏళ్ళులో జరగని అభివృద్ధిని ఐదు ఏళ్ళులో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపుతా**
**-మంత్రాలయం టీడీపీ ఇన్చార్జిఎన్. రాఘవేంద్ర రెడ్డి**



మంత్రాలయం , అక్టోబర్ 11, (శ్రీచక్ర) :ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆశీస్సులతో మంత్రాలయం నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని మంత్రాలయం నియోజకవర్గం టీడీపీ ఇన్ చార్జ్ ఎన్ రాఘవేంద్ర రెడ్డి పేర్కొన్నారు.. శనివారం కేంద్రమైన మంత్రాలయంలో ప్రైవేట్ అతిథిగృహంలో తెదేపా సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రాలయం నియోజకవర్గం అభివృద్ధి కి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ , విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ లు అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తున్నారని వారి ఆశీస్సులతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానన్నారు. 15 ఏళ్లలో జరగని అభివృద్ధిని ఈ ఐదేళ్లలో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపుతానన్నారు . మాలపల్లి నుంచి ఎమ్మిగనూరుకు వెళ్లే రహదారికి ఐదు కోట్ల రూపాయల మంజూరు చేయడం జరిగిందని , అలాగే మాధవరం నుంచి మాధవరం తండా మరియు నదీచాగీ నుంచి బాపురం గ్రామాలకు రూ. 3.60 కోట్లు , కోసిగి నుండి హాల్వి రోడ్డు వరకు రూ. 3కోట్ల నిధులు మంజూరు అయిందని , టెండర్ కూడా పూర్తయిందని , పొదలకుంట నుండి హాల్వి రోడ్డు కు రూ. 2.30 కోట్ల , సాతునూరు , అగుసునూరు తుంబిగనూర్ రోడ్డుకు రూ. 3 కోట్ల నిధులు మంజూరు కావడం జరిగింది అన్నారు. ఈనెల 16న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కర్నూలు జిల్లా రావడం జరుగుతుందని , ఆయన పర్యటనను విజయవంతం చేసేందుకు కూటమి నాయకులు అధిక సంఖ్యలో తరలిరావాలన్నారు. వచ్చే స్థానిక సంస్థ ఎన్నికల్లో నియోజకవర్గంలోని ఎంపీటీసీలను , జడ్పిటిసిలను , సర్పంచ్ లను గెలిపించుకోవడానికి ప్రతి కార్యకర్త కష్టపడి పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రాలయం నియోజకవర్గం నెట్టు వెంకటేశ్వర్లు మంచాల సొసైటీ చైర్మన్ రామకృష్ణారెడ్డి , జనసేన పార్టీ ఇంచార్జ్ బి లక్ష్మన్న , బిజెపి పార్టీ ఇన్చార్జి విష్ణువర్ధన్ రెడ్డి ,టిడిపి నాయకులు చావిడి వెంకటేష్ ,ఆర్ లక్ష్మన్న లక్ష్మయ్య ఎస్ఎం ,పవన్ కుమార్ , నాలుగు మండలాల ముఖ్య నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రధాని నరేంద్ర మోడీ పర్యాటనను విజయవంతం చేయండి

**తెదేపా సమన్వయ కమిటీ సభ్యులు , రాయదుర్గం ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు, టీడీపీ ఇన్ చార్జ్ ఎన్ రాఘవేంద్ర రెడ్డి**



మంత్రాలయం , అక్టోబర్ 11,(శ్రీచక్ర) :కర్నూలు జిల్లా పర్యటనకు భారత ప్రధాని నరేంద్ర మోడీ , ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ లు ఈ నెల 16 న విచ్చేస్తున్నారని అధిక సంఖ్యలో కూటమి నాయకులు , కార్యకర్తలు తరలివచ్చి పర్యాటనను విజయవంతం చేయాలని రాయదుర్గం ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు కూటమి నాయకులకు పిలుపునిచ్చారు. శనివారం నియోజకవర్గ కేంద్రమైన మంత్రాలయం లో రివ్వాన్ ఫంక్షన్ హాల్ లో మంత్రాలయం టీడీపీ ఇన్చార్జి ఎన్. రాఘవేంద్రరెడ్డి అధ్యక్షతన మంత్రాలయం నియోజకవర్గ టీడీపీ సమన్వయ కమిటీ సమావేశానికి హాజరయ్యారు. అంతకు ముందుగా ఆయన కూటమి నాయకులు ఎన్ . రాఘవేంద్ర రెడ్డి ,జనసేన పార్టీ ఇంచార్జ్ బి లక్ష్మన్న , బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ విష్ణువర్ధన్ రెడ్డి శాలువా కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సూపర్ జీఎస్టీ, సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో భాగంగా మూడువ పర్యాయం లో ప్రధాని గా నరేంద్ర మోడీ కర్నూలు జిల్లా రావడం జరుగుతుందన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ తీసుకువచ్చిన జీఎస్టీ సంస్కరణలతో బడుగు బలహీన వర్గాలకు మహిళా కు , రైతులు సహాయ సహకారాలు అందుతున్నాయన్నారు. మంత్రాలయం నియోజకవర్గానికి 213 బస్సులు ఏర్పాటు చేయడం జరిగిందని , అందులో భాగంగా కూటమి ముఖ్య నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలివచ్చి నరేంద్ర మోడీ పర్యటన ను విజయవంతం చేయాలన్నారు. 2019 ఎన్నికల్లో భాగంగా అప్పటి ప్రధాని గా ఉన్న నరేంద్ర మోడీ కర్నూలు బహిరంగ సభలో వాల్మీకిలను ఎస్టీలగా గుర్తిస్తామని హామీ ఇవ్వడం జరిగిందని పలువురు నాయకులు ఆయన దృష్టికి తీసుకెళ్లారు ..ఆయన స్పందిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో ఈ విషయాన్ని నరేంద్ర మోడీకే తెలియజేస్తామని వాల్మీకి నాయకులు హామీ. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు మంత్రాలయం నియోజకవర్గ పరిశీలకుడు నెట్టు వెంకటేశ్వర్లు ,మంచాల సొసైటీ చైర్మన్ ఎన్. రామకృష్ణ రెడ్డి , నాయకులు చావిడి వెంకటేష్ , లక్ష్మన్న ,ఆర్ లక్ష్మయ్య , నాలుగు మండల ముఖ్య నాయకులు , టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మెడికల్ కాలేజీల పై మరో ఉద్యమానికి తెరలేపిన వైసిపి

నర్సీపట్నం, అక్టోబర్ 11(శ్రీ చక్ర ):కోటి సంతకాలతో ప్రజా ఉద్యమం చేయలని పోస్టర్ ను శనివారం పార్టీ కార్యాలయంలో ఆవిష్కరణ చేసిన మాజీ ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర గణేష్, నాయకులు, కార్యకర్తలు... ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ



జగనన్న ప్రభుత్వంలో మంజూరు చేసిన మెడికల్ కాలేజీలను ప్రభుత్వమే నిర్వహించాలని,గ్రామస్థాయి నుండి గవర్నర్ దృష్టి వరకు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఈ కార్యక్రమం చేస్తున్నామని తెలిపారు.. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ వైస్ చైర్మన్ కోనేటి రామకృష్ణ, చింతకాయల దొర నియోజకవర్గ నుంచి పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## పీఎం ధన్- ధాన్య కృషి యోజన పథకం పై రైతులకు అవగాహన కల్పించిన పిఏసిఎస్ చైర్మన్ ఆణిముత్యం



వరదయ్యపాలెం,అక్టోబర్ 11(శ్రీచక్ర)రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'ప్రధాన మంత్రి ధన్-ధాన్య కృషి యోజన'(పిఎండిడికేవై)పథకం పై రైతులకు అవగాహన కల్పిస్తున్నట్లు కదూరు పిఏసిఎస్ చైర్మన్ ఆణిముత్యం నందకిశోర్ రెడ్డి తెలిపారు.రైతుల ఆదాయాన్ని పెంచడం, పంటల ఉత్పత్తి సామర్థ్యాన్ని మెరుగుపరచడం, వ్యవసాయ రంగాన్ని సాంకేతికంగా బలోపేతం చేయడమే ఈ పథకం ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. రైతులు తమ పంటలను నిల్వ చేయడానికి గిడ్డంగుల నిర్మాణం, ధాన్యం ప్రాసెసింగ్ యూనిట్లు, మార్కెటింగ్ సదుపాయాలు వంటి సౌకర్యాలను ఈ పథకం ద్వారా పొందవచ్చని వివరించారు. పథకం కింద రైతులకు తక్కువ వడ్డీ రుణాలు, పంట బీమా, విత్తనాలు మరియు ఎరువులపై సబ్సిడీలు లభిస్తాయని చైర్మన్ తెలిపారు. ఈ అవకాశాలను రైతులు సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా బలపడాలని పిలుపునిచ్చారు. అలాగే గ్రామీణ స్థాయిలో సహకార సంఘాలు రైతులకు అవగాహన కల్పించి, దరఖాస్తులు సక్రమంగా సమర్పించుకునేలా సహాయం చేయాలని సూచించారు. వ్యవసాయం కేవలం జీవనాధారంగా కాకుండా లాభదాయక రంగంగా మారేందుకు ప్రభుత్వం చేస్తున్న కృషి వివరించారు. కార్యక్రమంలో రైతులు అడిగిన సందేహాలకు సమాధానాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘ అధికారులు, సభ్యులు, వ్యవసాయ అధికారులు, రైతు ప్రతినిధులు పాల్గొన్నారు

## నూతన గృహ ప్రవే.శమహోత్సవం లో పాల్గొన్న మాజి ఎమ్మెల్యే అన్నా



మార్కాపురం అక్టోబర్ 11 శ్రీ చక్రమార్కాపురం పట్టణంలోని దత్తాత్రేయ స్వామి వారి ఆలయం దగ్గరలోయేర్వరమణ రెడ్డి(రవి), లక్ష్మీదేవి నూతన గృహ ప్రవేశ మహోత్సవంలో పాల్గొని శ్రీ రామా సహిత సత్యనారాయణ స్వామి వారి వ్రతంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన గిద్దలూరు మాజి. శాసనసభ్యులు,మార్కాపురం నియోజకవర్గ వైఎస్సార్సీపీ ఇంచార్జి అన్నా రాంబాబు మరియు తదితరులు పాల్గొన్నారు

**అక్రమ వ్యాపారులపై నిఘా పెట్టిన అధికారులు అనుమతులు లేకుండా కలప తరలిస్తే వాహనాలు సీజ్ చేస్తాం...**

## నర్సీపట్నం రేంజర్ రాజేష్ శెలవు దినంలో కుడా అటవీ అధికారులు దాడులు



కోటవురట్ల, అక్టోబర్ 11(శ్రీ చక్ర ): అనుమతులు లేకుండా అక్రమంగా రవాణా చేస్తున్న టాక్టర్ తో కలపను స్వాధీనం చేసుకున్ననర్సీపట్నం రేంజర్ సిబ్బంది..వివరాల్లోకెళ్తే, కోటవురట్ల మండలం వెంకటాపురం సమీపంలో ట్రాక్టర్ తో అకీశ కలపను తుని తరలిస్తుండగా సిబ్బంది దాడి చేసి టాక్టర్ ను స్వాధీనం చేసుకొనినర్సీపట్నంరేంజ్‌కార్యాలయం తరలించారు... ఈ విషయంపై పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది...



## యువజన ఉత్సవాలలో ఉత్సాహంగా పాల్గొనండి:జిల్లా కలెక్టర్ డాక్టర్. ఏ. సిరి



కర్నూలు అక్టోబర్ 11 (శ్రీచక్ర): జిల్లా యువజన సంక్షేమ శాఖ,సెట్కూరు ఆధ్వర్యంలో జరిగే జిల్లా స్థాయి యువజన ఉత్సవాల పోస్టర్ ను జిల్లా కలెక్టర్ డాక్టర్. ఎ. సిరి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యువజన ఉత్సవాలలో యువత ఉత్సాహంగా పాల్గొనాలని కోరారు, అందుకు తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. 15-29 లలోపు యువ కళాకారులకు 22.10.2025 వ తేదీన కర్నూలు లోని రవీంద్ర మహిళా ఇంజనీరింగ్ కళాశాల, లో జిల్లా స్థాయి యువజనోత్సవ పోటీలు ఏడు విభాగలలో జరుతాయాని,జిల్లా స్థాయిలో మొదటి స్థానంలో నిలిచిన విజేతలు రాష్ట్రస్థాయికి, రాష్ట్రస్థాయి మొదటి స్థానంలో నిలిచిన విజేతలు జాతీయ స్థాయికి పంపబడుతారని తెలిపారు. విజేతలకు ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలు మరియు పాల్గొన్న కళాకారులకు పార్టిసిపేషన్ సెర్టిఫికేట్లు అందజేయబడుతాయాన్నారు. సెట్కూరు సీఈఓ డాక్టర్ వేణుగోపాల్ మాట్లాడుతూపోటీలలో పాల్గొనదలచిన యువతీ యువకులు, కళాకారులు తమ పేరు లేక బృందం పేరును వెబ్ లింక్ https://bit.ly/knldyf25 ద్వారా నమోదు చేసుకోవాలని కోరారు. ఆన్ లైన్ లో రిజిస్టర్ చేసుకోవడానికి వీలుకాని వారు నేరుగా 22.10.2025 నాడు ఉదయం 09.00 గంటల లోపు వచ్చి నమోదు చేసుకొనవచ్చునని తెలిపారు. ఇతర వివరములకు మొబైల్ నెంబర్ 92922 07601 కు ఫోన్ చేసి సంప్రదించగలరని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంటర్ మీడియట్ ప్రాంతీయ పర్యవేక్షణ అధికారి లాలెప్ప, కలెక్టర్ కార్యాలయ పరిపాలన అధికారి శివ రాముడు, సెట్కూరు పర్యవేక్షణ అధికారి శ్యామ్ బాబు పాల్గొన్నారు.


## కర్నూలు స్టేట్ క్యాన్సర్ ఇన్ స్టిట్యూట్ ఆసుపత్రికి ఆక్సిజన్ సిలిండర్ల విరాళం డా. శంకర్ శర్మ



కర్నూలు, అక్టోబర్ 11 (శ్రీచక్ర): కర్నూలు స్టేట్ క్యాన్సర్ ఇన్ స్టిట్యూట్ ఆసుపత్రికి డాక్టర్ శంకర్ శర్మ ఆక్సిజన్ సిలిండర్లు అందజేశారు. ఆసుపత్రి డైరెక్టర్ డాక్టర్. ప్రకాష్ ఆధ్వర్యంలో డాక్టర్. శంకర్ శర్మ నాలుగు ఆక్సిజన్ సిలిండర్లు మరియు రిఫ్రిజిరేటర్ ను శనివారం విరాళంగా ఇచ్చారు. ఈసందర్భంగా డాక్టర్. శంకర్ శర్మ మాట్లాడుతూ తాను చదువుకున్న మెడికల్ కళాశాలకు తనవంతు సహాయం చేస్తానన్నారు. కర్నూలులో అత్యాదునిక స్టేట్ క్యాన్సర్ హాస్పిటల్ ఉండడం ఎంతో మేలు అన్నారు. క్యాన్సర్ ఆసుపత్రికి అవసరమైన పరికరాలు కావాలని ఆసుపత్రి డైరెక్టర్ డాక్టర్. ప్రకాష్ విజ్ఞప్తి మేరకు ఆక్సిజన్ సిలిండర్లు అందజేశానని డాక్టర్. శంకర్ శర్మ తెలిపారు. ప్రతిష్టాత్మకమైన క్యాన్సర్ ఇన్సి స్టిట్యూట్ కు నిధుల కొరత కారణంగా అవసరమైన వైద్య పరికరాలు అందుబాటులో లేవన్నారు. కర్నూలు మెడికల్ కళాశాలలో చదువుకున్న ఎందరో పూర్వ విద్యార్థులు ప్రస్తుతం ఉన్నతస్థాయిలో ఉన్నారని వారి సహకారంతో పాటు తాను సొంతంగా ఆసుపత్రి అభివృద్ధికి సహాయం చేస్తానని డాక్టర్. శంకర్ శర్మ ప్రకటించారు. క్యాన్సర్ వ్యాది పై ప్రజలకు అవగాహన అవసరం అన్నారు. క్యాన్సర్ ను మొదటి, రెండో దశలో గుర్తిస్తే వందశాతం నయం అవుతుందన్నారు. మంచి ఆహారపు అలవాట్లు క్యాన్సర్ రాకుండా చేస్తుందన్నారు. ఫాస్ట్ ఫుడ్, బేకరీ ఐటమ్స్ తీసుకోవడం వల్ల ఊబకాయం వస్తుందని ఊబకాయం వల్ల ఎన్నో రోగాలు వస్తాయని డాక్టర్. శంకర్ శర్మ వివరించారు. స్టేట్ క్యాన్సర్ ఇన్ స్టిట్యూట్ అభివృద్ధికి పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో డాక్టర్. శంకర్ శర్మ అధ్యక్షతన ఓ కమిటీ ఏర్పాటు చేసి ఆ కమిటీ ఆధ్వర్యంలో అభివృద్ధి కార్యక్రమాలు చేస్తామని డాక్టర్. కుమారస్వామి రెడ్డి తెలిపారు.క్యాన్సర్ ఆసుపత్రి డైరెక్టర్ డాక్టర్. ప్రకాష్ మాట్లాడుతూ అత్యవసరంగా అవసరమైన ఆక్సిజన్ సిలిండర్లు డాక్టర్. శంకర్ శర్మ ఇవ్వడం పేషెంట్లకు ఎంతగానో ఉపయోగపడుతాయన్నారు. ఈకార్యక్రమంలో డాక్టర్. కేజీ. గోవిందా రెడ్డి,డాక్టర్. కుమారస్వామి రెడ్డి, డాక్టర్. ప్రకాష్, పలు విభాగాల వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ ప్రాధాన్యతలను దృష్టిలో ఉంచుకుని జిల్లా అభివృద్ధికి కృషి చేస్తా

### జాయింట్ కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన నూరుల్ కమర్





కర్నూలు, అక్టోబర్ 11 (శ్రీచక్ర): ప్రభుత్వ ప్రాధాన్యతలను దృష్టిలో ఉంచుకుని జిల్లా అభివృద్ధికి కృషి చేస్తానని జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్ పేర్కొన్నారు. ఆర్థిక శాఖ డిప్యూటీ సెక్రెటరీ గా పనిచేసి కర్నూలు జిల్లా జాయింట్ కలెక్టర్ గా నియమితులైన సందర్భంగా శనివారం కలెక్టరేట్లోని తన ఛాంబర్ లో ఉదయం 10.40 గంటలకి జాయింట్ కలెక్టర్ గా నూరుల్ కమర్ పదవీ బాధ్యతలు చేపట్టారు..అనంతరం మత పెద్దలు సర్వమత ప్రార్థనలు నిర్వహించి జాయింట్ కలెక్టర్ ను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ అధికారుల సహాయ సహకారాలతో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ప్రభుత్వ ప్రాధాన్యత అంశాలను దృష్టిలో పెట్టుకుని జిల్లా అభివృద్ధికి కృషి చేస్తామని పేర్కొన్నారు. తదనంతరం జాయింట్ కలెక్టర్ కు జిల్లా అధికారులు, తదితరులు పుష్పగుచ్చాలతో అభినందనలు తెలిపారు.

## చేపల వినియోగం పెంచేందుకు ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన పథకం కింద యూనిట్లు మంజూరు

### రాష్ట్ర పరిశ్రమలు,వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్




కర్నూలు, అక్టోబర్ 11 (శ్రీచక్ర): చేపల వినియోగం పెంచేందుకు ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన పథకం కింద యూనిట్లు మంజూరు చేయడం జరుగుతోందని రాష్ట్ర పరిశ్రమలు,వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ పేర్కొన్నారు. శనివారం నన్నూరు టోల్ గేట్ వద్ద ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన పథకం కింద వైబ్ ఇన్ రెస్టారెంట్ లో చేపల విలువ ఆధారిత యూనిట్ ను పాణ్యం ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ తో కలిసి మంత్రి, ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ చేపల ఉత్పత్తుల ప్రాసెసింగ్, విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీ ద్వారా మత్స్యకారులకు ఆదాయ వనరులు పెరుగుతాయని తెలిపారు.. రాష్ట్ర ప్రభుత్వం చేపల విలువ ఆధారిత యూనిట్ల ద్వారా మత్స్య పరిశ్రమను మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా పనిచేస్తోందని పేర్కొన్నారు. స్థానికంగా లభ్యమయ్యే చేపలతో ఆరోగ్యకరమైన, పోషక విలువలతో కూడిన వంటకాలను అందించడం ఈ రెస్టారెంట్ ప్రత్యేకతగా ఉందని తెలిపారు. జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి మాట్లాడుతూ చేపల విలువ ఆధారిత యూనిట్ లో భాగంగా ప్రజల్లో చేపలు, రొయ్యలు, పీతల వినియోగం పై అవగాహన కల్పించే విధంగా జిల్లాలో ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన పథకం కింద ఈ యూనిట్ ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.. ఇందులో 75 శాతం చేపలు, రొయ్యలు, పీతల ఐటమ్ లు ఉంటాయని, మిగిలిన 25 శాతం చికెన్, మటన్ లాంటి వంటకాలు ఉంటాయన్నారు.. యూనిట్ యొక్క ధర 50 లక్షలు అని, ఇందులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం నుండి 60 శాతం సబ్సిడీ అందచేయడం జరిగిందన్నారు.. మిగిలిన 40 శాతం లబ్ధిదారుని వాటాగా ఉంటుందన్నారు..పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత మాట్లాడుతూ చేపలు తినడం వల్ల ఆరోగ్యంగా ఉంటారని, అందువల్ల ప్రజలు చేపలు బాగా తిని ఆరోగ్యంగా ఉండాలనే ఉద్దేశ్యంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇటువంటి రెస్టారంట్ లు ఏర్పాటు చేయించి ప్రోత్సాహకాలు మంజూరు చేస్తుందని ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో మత్స్య శాఖ, డిప్యూటీ డైరెక్టర్ డా.రంగనాథ్ బాబు, తదితరులు పాల్గొన్నారు..

## బిట్ కాయిన్ పెట్టుబడుల పేరుతో మోసాలు...

### అన్ లైన్ మోసాలు, సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి:కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్



కర్నూలు, అక్టోబర్ 11 (శ్రీచక్ర): బిట్ కాయిన్ పెట్టుబడుల పేరుతో మోసాలు జరుగుతున్నాయని, అన్ లైన్ మోసాలు, సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ శనివారం తెలిపారు. బిట్ కాయిన్లో రూ. 5 వేలు పెట్టుబడి పెడితే మూడు గంటల్లోనే రూ. లక్ష అయ్యింది. కావాలంటే కింద ఉన్న స్క్రీన్షాట్లు చూడండి అంటూ కొత్త నంబర్లు లేదా తెలిసిన వ్యక్తుల నంబర్ల నుండి మీకు లింకులు వస్తున్నాయా జాగ్రత్త అది సైబర్ నేరగాళ్ల పనేనని గుర్తించండని ఈ తరహా వచ్చిన లింకు తెరిచి పెట్టుబడి పెట్టండి అని మీకు సందేశం వస్తే.. ఏమాత్రం ఆలోచించకుండా లింకు తెరిచి పెట్టుబడి పెడితే అంతే సంగతులు. పెట్టుబడులు పెడితే లాభాలు వస్తున్నాయంటూ ఫాలోవర్లకు నకిలీ లింకులు పంపిస్తున్నారు. పెట్టుబడులు పెట్టాలంటూ, బిట్ కాయిన్, క్రిప్టో కరెన్సీలలో మదుపు చేస్తే లాభాలంటూ స్నేహితులకు సందేశం పంపిస్తారు. మోసపోయాక గుర్తిస్తున్నారు. నమ్మించేందుకు లాభాలు వచ్చినట్లు కొన్ని ఫొటోలు చూపిస్తారు. కొందరు ఆ సందేశాలు చూసి లింకు ద్వారా రూ.లక్షల్లో నగదు పెడుతున్నారు. తొలుత లాభాలు వచ్చినట్లు చూపించే నేరగాడు భారీగా సొమ్ము పెట్టాక డబ్బు తిరిగి తీసుకునేందుకు వీలు లేకుండా చేస్తాడు. ఖాతా నిర్వహించే అసలు వ్యక్తికి ఫోన్ చేసినప్పుడు మోసపోయామని బాధితులు గుర్తిస్తున్నారు. ల్ ఇలాంటి సందేశాలు వచ్చినప్పుడు ఎట్టి పరిస్థితుల్లో వాటిని నమ్మకండి. ముఖ్యంగా టెలిగ్రామ్ / ఫేస్బుక్ లో డబ్బులు ఇన్వెస్ట్ చేసేదానికి లింక్ వస్తే అసలు క్లిక్ చేయకూడదు. అలా క్లిక్ చేస్తే సున్నితమైన మీ డేటా వాళ్ల చేతిలోకి వెళ్తుంది కనుక ఎట్టి పరిస్థితుల్లో క్లిక్ చేయడానికి ప్రయత్నించకండి. ఒకవేళ ఎవరైనా సైబర్ మోసానికి గురైతే వెంటనే సైబర్ క్రైమ్ 1930 హెల్ప్ లైన్ నంబర్కు ఫిర్యాదు చేయాలన్నారు. అదేవిధంగా లిలిలి.ఇఎవివతీఇతీతిఎవ.ఐనీల.తినిలో ఫిర్యాదు చేయాలని, ఈ తరహా మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఈ సంధర్భంగా జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ విజ్ఞప్తి చేశారు

## యలమచిలీ లో మిస్సింగ్ కేసు నమోదు -భార్య పిల్లల కనిపించలేదు



యలమంచిలి, అక్టోబర్ 11(శ్రీ చక్ర ):మరిసా రాము(35)కనివాసం: రాంనగర్, ఎలమంచిలి, స్థిర నివాసం: పెద్దపల్లి గ్రామం, ఎలమంచిలి మండలం, అనకాపల్లి జిల్లా అను వ్యక్తి తన భార్య అయిన మరిస భూలక్ష్మి, వయసు 30 సంవత్సరాలు వారి ఇద్దరు పిల్లలు, పాప హేమ వర్షిత శ్రీ, వయసు 8 సంవత్సరాలు, బాబు దశ్వర్ , వయస్సు 6 సంవత్సరాలు. 9-10-20 25న ఉదయం సుమారు 5 గంటలకు తను డ్యూటీ నిమిత్తం వెళ్లి తిరిగి 10-10-20 25న ఉదయం 10:30 నిమిషాలకు ఇంటికి వచ్చాను అని ,తను వచ్చేసరికి తన భార్య పిల్లలు కనిపించలేదు అనీ, అప్పుడు తన ఇంటి ఓనరుని తన భార్య, పిల్లలు గురించి అడగగా వాళ్ళఅమ్మగారుఇంటికితేదీ09.10.2025 సాయం త్రం 6:30 గంటల సమయంలో వెళ్లినట్లు చెప్పింది అని చెప్పారు. వెంటనే అతను తన అత్తగారికి ఫోన్ చేసి అడగగా అక్కడికి రాలేదు అని చెప్పారు అనీ , ఆ తర్వాత చుట్టుపక్కల వెతికిన తన భార్య పిల్లల ఆచూకీ కనిపించలేదు అనీ, ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాము అని యలమచిలీ ఎస్సై సావిత్రి చెప్పారు.

## విశాఖ డైరీ సేల్స్ యూనిట్ ని ప్రారంభించిన చైర్మన్ ఆనంద్ కుమార్



కోటవురట్ల, అక్టోబర్ 11(శ్రీ చక్ర ):అనకాపల్లి జిల్లా కోటవురట్ల మండలం లో విశాఖ డైరీ సేల్స్ యూనిట్ ని శనివారం ప్రారంభించిన చైర్మన్ ఆనంద్ కుమార్.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సీత బాబు రాజు,డైరెక్టర్ సుంకర బాబ్జి మండలంలో గలసంఘం అధ్యక్షులు, వేతన కార్యదర్శులు, విశాఖ డైరీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వేతనాలు పెంచమంటే పని గంటలు పెంచారు-సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి జి. కోటేశ్వరరావు



నర్సీపట్నం, అక్టోబర్ 11 (శ్రీ చక్ర ):రాష్ట్ర కేంద్రం ప్రభుత్వం లో కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్, డైలీ వేజ్, వివిధ పథకాలు సంస్థల్లో పని చేస్తున్న స్కీం వర్కర్లు, ప్రైవేటు, పరిశ్రమలు, విద్యాసంస్థలు, హాస్పిటల్స్,ఒషాపింగ్ కాంప్లెక్స్, హోటల్స్ లో పనిచేస్తున్న లక్షలాది మంది కార్మికులు చాలీచాలని వేతనాలతో తీవ్రమైన పని భారంతో పనిచేస్తున్నారని వీరికి కార్మిక చట్టాలు కార్మిక హక్కులు ను అమలు చేయరు. అందుకు పర్యవేక్షించాల్సిన కార్మిక శాఖను నిర్వీర్యం చేశారు. ఐదు సంవత్సరాలకు ఒకసారి చేయాల్సిన కనీస వేతనాలు సవరణ నేటికి చేయలేదు. కేంద్ర ప్రభుత్వం బిజెపి తీసుకొచ్చిన లేబర్ కోడ్స్ లోబడి రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేనివిధంగా పని గంటలను 8 నుండి 13 గంటలకు పెంచింది. ఈ నిర్ణయంతో కూటమి ప్రభుత్వం రాష్ట్రములో లక్షలాదిమంది కార్మికులను కార్పొరేట్, ప్రైవేట్ యాజమాన్యాల దోపిడీకి బలి చేయడమే మహిళలను రాత్రులు విధులకు అనుమతించడాన్ని సిఐటియు ఖండిస్తున్నది. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న పని గంటలు పెంపు నిర్ణయాన్ని విరమించుకోవాలని లేకపోతే ఈ ఉద్యమాన్ని మరింత తీవ్రతం చేస్తామని సీఐటీయూ హెచ్చరిస్తుంది. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి అడిగర్ల రాజు, అంగనవాడి ప్రాజెక్టు కార్యదర్శి ఎం. మంగ, అధ్యక్షులు సిహెచ్ భ్రమరాంబ, దేవి, మిడ్డే మీల్ సంఘం నాయకులు చిన్నతల్లి, సీఐటీయూ నాయకులు బి. గంగరాజు, కన్నబాబు తదితరులు పాలుగోన్నారు.

# చోరీ కేసులో ముద్దాయి అరెస్ట్ ఎస్ఐ మోహన్ కుమార్



కాజులూరు, అక్టోబర్ 11 (శ్రీచక్ర) ఇటీవల కోలంక గ్రామంలో చోరికి గురైన సోత్తు రికవరితో పాటు ముద్దాయి అరెస్టు చేసినట్లు గొల్లపాలెం ఎస్ఐ మోహన్ కుమార్ తెలిపారు. ఈమేరకు శనివారం ఆయన మీడియాకు తెలియజేసారు. ఎస్ఐ కథనం ప్రకారం కాజులూరు మండలం కోలంక గ్రామంలో గుబ్బలవారిపేట నందు ఇంట్లో ఎవరూ లేని సమయంలో గుర్తు తెలియని వ్యక్తి తాళం పగలకొట్టి ఇంట్లో కి చొరబడి బంగారం వెండి దొంగిలించిన విషయంపై గొల్లపాలెం పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసారు. ఆ కేసులో ముద్దాయి అయిన ఇదే గ్రామానికి చెందిన ప్రమిదల శ్రీనుని శనివారం కోలంక గ్రామ శివారు హై స్కూల్ సమీపంలో అరెస్ట్ చేసి చోరీ చేయబడిన వెండి బంగారం రికవరీ చేసినట్లు ఎస్ఐ మోహన్ కుమార్ తెలిపారు. చోరకి గురైన బంగారం 1.28 గ్రాములు, వెండి 334 గ్రాములు రికవరీ చేసిన నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

# అంగరంగ వైభవంగా కుయ్యేరు సత్తెమ్మ తల్లి ఆలయ పునర్నిర్మాణం

### పోటెత్తిన భక్తజనం -పలువురు ప్రముఖులు హాజర
### వేలాది మందికి అన్నసమారాధన
### కమిటీ ఆధ్వర్యంలో ప్రముఖులకు సత్కారాలు



కాజులూరు, అక్టోబర్ 11 (శ్రీచక్ర)కుయ్యేరు గ్రామంలో వేంచేసియున్న సత్తెమ్మ తల్లి ఆలయ పునర్నిర్మాణం వేలాది మంది భక్తులు నడుమ అంగరంగ వైభవంగా జరిగింది. ఈమేరకు శనివారం కాజులూరు మండలం కుయ్యేరు గ్రామంలో గ్రామస్తులు,దాతల సహకారంతో నూతనంగా నిర్మించిన సత్తెమ్మ తల్లి ఆలయం పునర్నిర్మాణానికి జిల్లా నలుమూలల నుండి పలువురు ప్రముఖులు హాజరయ్యారు. ఈనెల ఎడవతేదినుండి పలురకాల శాంతి కార్యక్రమాలు నిర్వహించి శనివారం ఆలయ పునఃప్రారంభం గావించారు ఈసందర్భంగా ఉదయం గవ్యాంతమార్జనలు, పీఠపూజ నవరత్న, న్యాసము, గర్తన్యాసము ఆనంతరం 9-07 ని? లకు యంత్రం మరియు ఘటం ప్రతిష్ఠ జీవన్యాసములు- కుంభం పోయుట-గోదృష్టి- కూష్మాండచ్చేదన-మహాపూర్ణాహుతి- ఆచార్యపూజ- అగ్ని ప్రదక్షిణం -దీక్షావిరమణ మహాదాశీర్వచనం- పండిత సత్కారములు- అమ్మవారి ప్రధమ దర్శనం భక్తులకు కలిగించారు. దైవ సంబంధ మైనటువంటి కార్యక్రమములను ఏ భక్తులైతే చూస్తుంటారో వింటూంటారో వారందరికి ఈ ప్రతిష్ఠా ఫలితం లభించునని వేదపండితులు ఈసంధర్భంగా పేర్కొన్నారు. ఈసందర్భంగా భక్తులు పువ్వులు ,పండ్లు, కొబ్బరికాయలు, బియ్యం,నల్ల నువ్వులు ,నల్ల ఆవాలు,ధాన్యము , పాలు,పెసలు,మినుములు తదితర పలురకాలు అమ్మవారికి సమర్పించారు. ఇక్కడకు విచ్చేసిన ప్రముఖులను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించి సత్తెమ్మ తల్లి మెమెంటోలు అందజేశారు. ఈసంర్భంగా గ్రామంలో భారీ అన్నసమారాధన కార్యక్రమం జరిగింది. ఈకార్యక్రమానికి కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ , మాజీమంత్రి చిక్కాల రామచంద్రరావు,మాజి ఎమ్మెల్యే జగంపూడి రాజా , జనసేన నాయకులు డేగల డేగల నాగేంద్ర ,డేగల తిరుమల వేణి సత్యనారాయణ,చిక్కాల దొరబాబు,తోట పుద్విరాజ్, తదితరులు హాజరయ్యారు.

# సత్తెమ్మ తల్లి దయ నిండుగా అందరిపై ఉండాలి

### జనసేన యువనేత డా: నాగేంద్ర సత్తెమ్మ తల్లి ఆలయ పునర్నిర్మాణానికి రూ 2 లక్షలు విరాళం అమ్మదయ ఉంటే అన్నీ ఉన్నట్టే





కాజులూరు, అక్టోబర్ 11( శ్రీచక్ర)కుయ్యేరు గ్రామంలో వేంచేసియున్న సత్తెమ్మ తల్లి అనుగ్రహం ఉంటే అంతా ఉన్నట్లే నని కుయ్యేరుకు చెందిన పెన్నాడా చంద్రరావు మాస్టర్ మనవడు బంధనపూడి గ్రామ సర్పంచ్ డేగల తిరుమలవేణి సత్యనారాయణ తనయుడు , జనసేన యువనేత డా: డేగల నాగేంద్ర (ఎన్నారై) అన్నారు. ఈమేరకు కుయ్యేరు గ్రామంలో పున: నిర్మాణం చేపట్టి పూర్తి చేసిన శ్రీశ్రీశ్రీ చోడిశెట్టి వారి సత్తమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి తనవంతుగా రూ 2, లక్షల4 రూపాయలు విరాళంగా అమ్మవారికి శనివారం నాగేంద్ర తోపాటు ఆయన తల్లిదండ్రులు తిరుమలవేణి సత్యనారాయణలు సమర్పించారు. ఈసందర్భంగా నాగేంద్ర మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరికి నిత్య జీవితంలో దైవభక్తి అనేది నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని అలాంటి దైవ స్వరూపమైన సత్తెమ్మ తల్లికి తాను అందజేసిన విరాళం అమ్మ అనుగ్రహంగా భావిస్తున్నానని పేర్కొన్నారు .ఇంతటి మహోన్నతమైన కార్యక్రమానికి పిలిచి గౌరవించిన మిత్రులు, గ్రామప్రజలు,గ్రామపెద్దలు, కమిటీ సభ్యులకు ఆయన కృతజ్ఞతలుతో పాటు పాదాభివందనం చేస్తున్నానని పేర్కొన్నారు. అలాగే ఇక్కడ సత్తెమ్మ అనుగ్రహం ప్రతీ ఇంటికి నిండుగా ఉండాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నానని నాగేంద్ర ఈసందర్భంగా పేర్కొన్నారు. అనంతరం నాగేంద్ర, ఆయన తల్లిదండ్రులను శాలువాలు కప్పి పూలమాలలలో ఘనంగా సత్కరించారు. అనంతరం అమ్మవారి తీర్ధప్రసాదాలు అందజేశారు.

# జిల్లాలో ప్రధాని పర్యటనను ప్రతిష్టాత్మకంగా తీసుకుని విజయవంతం చేయాలి

### మంత్రులు బీసీ జనార్ధన్ రెడ్డి, టీజీ భరత్







కర్నూలు, అక్టోబర్ 11 (శ్రీచక్ర): జిల్లాలో ప్రధాని పర్యటనను ప్రతిష్టాత్మకంగా తీసుకుని విజయవంతం చేయాలని మంత్రులు బీసీ జనార్ధన్ రెడ్డి, టీజీ భరత్ పేర్కొన్నారు. జిల్లాలో అక్టోబర్ 16 వ తేదీన ప్రధాన మంత్రి పర్యటిస్తున్న సందర్భంగా ఓర్వకల్లు మండలం నన్నూరు టోల్ ప్లాజా సమీపంలో సభా ప్రాంగణంలోని కంట్రోల్ రూమ్ లో ఉమ్మడి కర్నూలు జిల్లా ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులతో మంత్రులు బీసీ జనార్ధన్ రెడ్డి, టీజీ భరత్, ప్రధానమంత్రి ప్రోగ్రామ్ స్పెషల్ ఆఫీసర్, సీనియర్ ఐఏఎస్ అధికారి వీర పాండియన్ సమీక్ష నిర్వహించారు..సమీక్షలో ఐఏఎస్ అధికారులు,రాష్ట్ర స్థాయి అధికారులు, జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ కర్నూలు జిల్లాకు ప్రధాని వస్తున్న క్రమంలో ప్రతిష్టాత్మకంగా తీసుకుని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు మన కుటుంబంలో జరుగుతున్న ఒక కార్యక్రమంగా భావించి సమన్వయంతో ముందుకు సాగాలన్నారు.. రాబోయే 3 - 4 రోజులు రాత్రి, పగలు కష్టపడి పని చేస్తేనే ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయగలమన్నారు. సభా ప్రాంగణంలో పార్కింగ్ వద్ద 1-2 ర్యాంపు లు ఏర్పాటు చేయాలన్నారు. ఆహార పంపిణీతో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా నిర్దేశిత ప్రాంతాల్లో భోజన ఏర్పాట్లు చేయడం ద్వారా ప్రణాళికబద్ధంగా వ్యవహరించాలన్నారు.. దూర ప్రాంతాల నుండి సభకు వచ్చేవారికి ఆహార ఏర్పాట్లపై దృష్టి పెట్టాలన్నారు. ట్రాన్స్ పోర్ట్ కు సంబంధించి ఏ వాహనం ఎక్కడికి వెళ్లాలనే విషయంలో ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలన్నారు. స్థానికంగా టోల్ గేట్స్ వల్ల ట్రాఫిక్ సమస్య ఉత్పన్నమయ్యే అవకాశం ఉన్న నేపథ్యంలో ఒక రోజు పాటు టోల్ ఫీజు లేకుండా ఫ్రీగా ఓపెన్ చేయాలని మంత్రి సూచించారు. రాష్ట్ర పరిశ్రమలు వాణిజ్యం ఫుడ్ ప్రాసెసింగ్ శాఖా మంత్రి టీజీ భరత్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సభకు సాధారణ ప్రజానీకం కూడా వచ్చేలా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో ప్రధాని పర్యటన ను అధికారులు, ప్రజా ప్రతినిధులు సమిష్టి కృషితో. విజయవంతం చేద్దామని తెలిపారు. ప్రధానమంత్రి ప్రోగ్రామ్ స్పెషల్ ఆఫీసర్, సీనియర్ ఐఏఎస్ అధికారి వీర పాండియన్ మాట్లాడుతూ ప్రధాన మంత్రి ఉమ్మడి జిల్లాలో పర్యటిస్తున్న సందర్భంగా ఏర్పాట్ల పై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు... శ్రీశైలం దర్శనం పూర్తి చేసుకున్న అనంతరం మధ్యాహ్నం కర్నూలు జిల్లాలో ఏర్పాటు చేసిన సభలో పాల్గొంటారని తెలిపారు. సభకు 3 లక్షల మంది ప్రజలు రానున్నందున వారికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. జర్మన్ హ్యాంగర్ బయట కూడా అవసరమైన బ్యారికేడింగ్, లైటింగ్ తదితర సదుపాయాలు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని వెన్యూ ఇంచార్జిలను ఆదేశించారు. సభ ప్రాంగణం లోనికి పెన్, నోట్స్, మ్యాచ్ బాక్స్, సిగరెట్, స్నాక్స్ లాంటివి ఏవీ అనుమతించడం జరగదని, కేవలం నీటిని కప్ ల ద్వారా ట్రే లో అందిస్తారన్నారు. సభకు హాజరు అయ్యే ప్రతి ఒకరు ఖచ్చితంగా 12 గంటలకు సభలో ఉండాలన్నారు. ప్రజలను బస్సులో తీసుకొని 12 గంటల లోపు వచ్చే విధంగా చూసుకోవాలన్నారు.. అదే విధంగా వారికి భోజనం ఇచ్చి బస్సు ఎక్కించే విధంగా చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ లను ఆదేశించారు. పార్కింగ్ కి సంబంధించి 350 ఎకరాలలో 11 పార్కింగ్ ప్రదేశాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వివిఐపి పార్కింగ్ కి సంబంధించి అదనంగా 40 ఎకరాల విస్తీర్ణంలో సిద్ధం చేయాలని ఆర్ అండ్ బి ఎస్ఈ కి ఆదేశాలు జారీ చేయడం జరిగిందని, అందుకు సంబంధించిన పనులుజరుగుతున్నాయన్నారు. 11 రోడ్లలో ఏ రోడ్డు ఏ పార్కింగ్ కి వెళ్తుందనే విషయాలను వెరిఫై చేసుకోవాలని, సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించుకోవాలని సంబంధిత ఐఏఎస్ అధికారికి సూచించారు. సభా వేదిక కు వచ్చే ప్రదేశంలో రోడ్ రిపేర్స్ ఉంటే ఆర్ అండ్ బి, ఎన్ హెచ్ అధికారులకు లిస్ట్ ఇవ్వాలని పోలీస్ అధికారులను ఆదేశించారు.. విద్యుత్, లైటింగ్ కి సంబంధించిన ఏర్పాట్లలో లోటుపాట్లు ఉండకూడదన్నారు. అదే విధంగా అవసరమైనన్ని అగ్ని మాపక వాహనాలను ఎక్కువగా అందుబాటులో ఉంచుకోవాలన్నారు.. మెడికల్ పరంగా 10 బెడెడ్ ఆసుపత్రులను, 20 బెడెడ్ ఆసుపత్రులను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు.. సెక్యూరిటీ పరంగా 250 సీసీ కెమెరా లను ఏర్పాటు చేస్తారన్నారు.. అందుకు సంబంధించిన హై స్పీడ్ ఇంటర్నెట్ కనెక్టివిటీ స్టేట్ ఫైబర్, జియో, ఎయిర్టెల్ వారు చూసుకోవాలన్నారు. అదే విధంగా కంట్రోల్ రూమ్ లో ఉండే ఎల్ఈడి స్క్రీన్ లో రియల్ టైమ్ బ్రాడ్కాస్టింగ్ డిస్ప్లే జరగాలన్నారు. ఒక పార్కింగ్ స్థలంలో ప్రక్కన ఉన్న కెనాల్ లో నీటి ప్రవాహం ఎక్కువగా ఉన్నందున బ్యారికేడింగ్ ఏర్పాటు చేయాలని హెచ్ ఎన్ ఎస్ ఎస్ , ఇరిగేషన్ ఎస్ఈ లను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ డా. ఏ.సిరి మాట్లాడుతూ ప్రధానమంత్రి పర్యటన సంబంధించిన పనులు పకడ్బందీగా జరగాలన్నారు. పార్కింగ్ ఏరియాలో ఫుడ్ కౌంటర్, మెడికల్ టీమ్, సౌండ్ సిస్టం, సైన్ బోర్డ్స్ ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి పార్కింగ్ ఏరియాలో పార్కింగ్ నెంబర్ తో సైన్ బోర్డు ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు.. నల్ల మట్టి ఉన్న పార్కింగ్ ఏరియాలో వర్షం కురిసినప్పుడు వాహనాలకు ఇబ్బంది రాకుండా ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని సంబంధించిన పార్కింగ్ ఇన్చార్జి అధికారులను కలెక్టర్ ఆదేశించారు. హెలిపాడ్ దగ్గర ఉన్న వి.వి.ఐ.పి ఉన్న సందర్భంలో వారికి సంబంధించిన గ్రీన్ రూమ్, మొదలగు సదుపాయాలు పక్కాగా నిర్వహించుకోవాలని అన్నమయ్య జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ ఆదేశించారు. హెలిపాడ్ దగ్గర రోడ్డు కండిషన్ చెక్ చేసుకోవాలని, అలాగే బారికేడింగ్ పక్కాగా ఉండేటట్టు చూసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏదైనా చిన్న చిన్న మార్పులకు ఆదేశాలు వచ్చిన వాటికి అనుగుణంగా ఏర్పాటు చేయడానికి సిద్ధంగా ఉండాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు ఆదేశించారు. రూట్ - 1లో ఆదోని ,మంత్రాలయం, వాయ చిన్నటేకూర్, సభ ప్రాంగణం, రూట్ - 2 ఎమ్మిగనూరు, కోడుమూరు, లద్దగిరి వాయ చిన్నటేకూరు, తడకనపల్లె రోడ్డు, సభ ప్రాంగణం, రూట్ - 3 ఆలూరు వాయ ఈదుల దేవరబండ, క్రిష్ణగిరి, వెల్దుర్తి, చిన్నటేకూరు, తడకనపల్లె రోడ్డు, సభ ప్రాంగణం, రూట్ - 4 డోన్ ,పత్తికొండ, వయా చిన్నటేకూరు తడకనపల్లె రోడ్డు సభ ప్రాంగణం, రూట్ 5 నంద్యాల ఆళ్లగడ్డ బనగానపల్లె నందికొట్టుకురు, సభ ప్రాంగణం, కర్నూల్ అర్బన్ - నంద్యాల చెక్ పోస్ట్, సభ ప్రాంగణం, సభ ప్రాంగణంలో ప్రతి ఏరియాలో శానిటేషన్ సిబ్బంది ఏర్పాటు చేసి ప్రతి ఏరియా పరిశుభ్రత కు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ ప్రధానమంత్రి పర్యటన కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.. రేపటి లోపల బారి కెడింగ్ పనులు పూర్తి చేయాలన్నారు..సభకు వచ్చిన ప్రతి ఒక్కరిని తనిఖీ చేయడం జరుగుతుందన్నారు. కొన్ని పార్కింగ్ ప్రదేశాల్లో ర్యాంప్ ఏర్పాట్లు చేయాలన్నారు.. రేపటి నుండి సభ ప్రాంగణం ఎస్.పి.జి వారి ఆధ్వర్యంలో ఉంటుందని తెలిపారు..ఎస్.పి.జి సెక్యూరిటీకి సహకరించాలన్నారు. రోడ్డు పనులు త్వరతగతిన పూర్తి చేయాలన్నారు. పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత మాట్లాడుతూ అందరి సహకారంతో ప్రధానమంత్రి పర్యటన ను విజయవంతం చేద్దామన్నారు.. 2004వ సంవత్సరంలో అప్పటి ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ ఓర్వకల్లు వచ్చారని, 21 సంవత్సరాలు తర్వాత కర్నూలు జిల్లాకు ప్రధానమంత్రి రానున్న నేపథ్యంలో పర్యటనను విజయవంతం చేయాలన్నారు. సమావేశంలో ఐఏఎస్ అధికారి ప్రసన్న వెంకటేష్, విజయ సునీత, శివ్ నారాయణ్, డా.బి.నవ్య, గణేష్ కుమార్, గీతాంజలి, జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్, ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, అన్నమయ్య జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, మదనపల్లె సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి, వివిధ జిల్లాల జాయింట్ కలెక్టర్లు, టీడీపీ జిల్లా ఇంచార్జి తిక్కా రెడ్డి,టిటిడి బోర్డు మెంబర్ మల్లెల రాజశేఖర్, కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, డిసిఎంఎస్ చైర్మన్ నాగేశ్వర యాదవ్ తదితరులు పాల్గొన్నారు...

# హాసన్ బాదలోలో రైతులతో కలిసి ప్రత్యక్ష ప్రసారం వీక్షణ



రామచంద్రపురం, అక్టోబర్ 11 (శ్రీచక్ర)కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పీఎం ధన ధాన్య కృషి యోజన పథకాన్ని ప్రధాని మోదీ ప్రారంభించారు. ఈ సందర్భంగా టీవీలో వచ్చిన ప్రత్యక్ష ప్రచారాన్ని గ్రామ సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు ఆధ్వర్యంలో రైతులతో కలిసి తిలకించారు. దేశ వ్యాప్తంగా ఎంపిక చేసిన కొన్ని జిల్లాలలో మొదటి విడతగా ఈ పథకాన్ని ప్రవేశ పెట్టనున్నారని,మొత్తం వ్యవసాయ రంగాన్ని మార్చడానికి అలాగే రైతుల ఉత్పాతకతను పెంచడానికి, వారి జీవన ఉపాధిని మెరుగుపరచడానికి కేంద్ర ప్రభుత్వం అతి పెద్ద ప్రణాళికను రూపొందించిందని,ఈ పథకం ప్రాథమిక లక్ష్యం వ్యవసాయ ఉత్పాతకతను పెంచడంతో పాటు పంటల దిగుబడి వ్యవసాయంలో వచ్చే మార్పులు పట్ల రైతులకు అవగాహన కలుగజేయడం లాభదాయకమైన పంటలను ప్రోత్సహించడం,రైతులకు అవగాహన కలుగజేయడంతో పాటు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం,సాంప్రదాయ వ్యవసాయంతో పాటు ఆధునిక పద్ధతులను అవలంబించడంలో ఈ పథకం దోహదం చేస్తుందని సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు పేర్కొన్నారు. వ్యవసాయా రంగాన్ని అభివృద్ధి చేయడం కోసం 35000 కోట్ల రూపాయలతో రెండు ప్రధాన పథకాలు ప్రవేశ పెట్టారని, వ్యవసాయ,పశుసంవర్ధక, మత్స్య ఆహార ప్రాసెసింగ్ రంగాలలో 5450 కోట్లకు పైగా విలువైన ప్రాజెక్టును ప్రారంభించి,జాతికి అంకితం చేశారని,అదేవిధంగా 815 కోట్ల విలువైన అదనపు ప్రాజెక్టును ప్రారంభించారని సర్పంచ్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ చింతపల్లి వీరభద్రరావు, పి ఏ సి ఎస్ డైరెక్టర్ చోడిశెట్టి వీరభద్రరావు,రైతులు వి.ఆర్ఓ నరహరశెట్టి సత్తిబాబు,రెవిన్యూ, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

శ్రీచక్ర SREECHAKRA TELUGU DAILY
ఆదివారం అక్టోబర్ 12 2025

# యలమంచిలి సమీపం పోలవరం కాలువలో రౌడీ షీటర్ మృతదేహం

## -గుర్తించిన విశాఖ పోలీసులు, ఇద్దరి రౌడీ షీటర్ల మధ్య తగాదా





యలమంచిలి, అక్టోబర్ 11(శ్రీ చక్ర ):యలమంచిలి మండలంలోని మర్రిబంధ సమీపంలో పోలవరం ఎడమ ప్రధాన కాలువలో విజయవాడకు చెందిన రౌడీషీటర్ మృతదేహాన్ని విశాఖ పోలీసులు గుర్తించారు. పోలవరం కాలువ ఎడమ గట్టుపై మృతదేహం లభ్యం కావడంతో ఈ వార్త స్థానికంగా సంచలనం రేకెత్తించింది. ఈ కేసుకు సంబంధించి విశాఖ ఎంవీపీ కాలనీ పోలీస్ స్టేషన్ సిఐ ప్రసాద్ అందించిన వివరాలు ప్రకారం. మృతుడు విజయవాడకు చెందిన కసింకోట శ్రీధర్ బాబుగా బంధువులతో కలిసి గుర్తించామన్నారు. విజయవాడకు చెందిన కసింకోట శ్రీధర్ బాబు, యలమంచిలికి చెందిన ఎన్ గౌరీ శంకర్ లు ఇద్దరూ పైన పాత కేసులు ఉండడంతో విశాఖపట్నంలో కోర్టు వాయిదా పనిమీద వచ్చి ఏడవ తేదీన కోర్టు వాయిదా చూసుకున్నారని అన్నారు. కోర్టు వాయిదా అయిపోయిన తర్వాత వీరిద్దరూ వెళ్లిపోకుండా విశాఖలోని ఆక్సిజన్ టవర్ సమీపంలో గడిపారని రాత్రంతా గడిపి గౌరీ శంకర్ కు పరిచయం ఉన్న మహిళ గురించి ఇద్దరూ మాట్లాడుకున్నారని తెలిపారు. ఇదే సమయంలో కశింకోట శ్రీధర్ బాబు చేతి పై గౌరీ శంకర్ కత్తితో గాయపరచడంతో కట్టయి రక్తస్రావం అయిందని సీఐ తెలిపారు. వీరిద్దరూ అదే కారులో ఆసుపత్రికని యలమంచిలి వైపుప్రయాణించి తెల్లవారు గౌరీ శంకర్ చూసుకునేసరికి శ్రీధర్ బాబు మృతిచెందినట్లు గుర్తించారని అన్నారు. శ్రీధర్ మృతదేహాన్ని బాబు యలమంచిలి సమీపంలోని పోలవరం కాలువలో పడవేసి వెళ్లిపోయినట్లు తెలిపారు వేరొక కేసులో గౌరీ శంకర్ను అదుపులో తీసుకొని విచారించగా శ్రీధర్ బాబును కత్తితో ఘటన గాయపరచడంతో మృతి చెందినబయటపడిందనిశుక్రవారం మృతదేహాన్ని చేసి దర్యాప్తుగుర్తించి కేస నమోదుచేస్తున్నామన్నారు. గౌరీ శంకర్ ను అదుపులో తీసుకున్నామని లోతుగా దర్యాప్తు చేస్తున్నామనిఆయన తెలిపారు.

# వైసీపీ సీఈసీ సభ్యులు పేర్నాటి శ్యాంప్రసాద్ రెడ్డి ని కలిసిన ఉలసా. కస్తూరయ్య యాదవ్





కోట అక్టోబర్ 11(శ్రీచక్ర): వైసిపి సీఈసీ సభ్యులు పేర్నాటి.శ్యాంప్రసాద్ రెడ్డి ని కోట మండలం జరుగుమల్లి పంచాయతీకి చెందిన ఉప సర్పంచ్ ఉలసా.కస్తూరయ్య యాదవ్ మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా శనివారం నెల్లూరులోని వైసీపీ సీఈసీ సభ్యులు పేర్నాటి.శ్యాంప్రసాద్ రెడ్డి నివాసంలో జరుగుమల్లి పంచాయతీకి చెందిన వైసిపి నాయకులు కలవడం జరిగింది. వైసీపీ పార్టీలో నూతనంగా సీఈసి సభ్యులుగా ఎంపిక చేసిన పేర్నాటి. శ్యాం ప్రసాద్ రెడ్డి ని కలిసి శాలువాలతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. అనంతరం పేర్నాటి.శ్యాంప్రసాద్ రెడ్డి వైసీపీ పార్టీ బలోపేతనానికి ఇప్పటినుండి కృషి చేయాలని జరుగుమల్లి పంచాయతీ ఉప సర్పంచ్ ఉలసా.కస్తూరయ్యా యాదవ్ కు తెలిపారు. అంతేకాకుండా ప్రస్తుత రాజకీయాలను గురించి జరుగు మల్లి పంచాయతీకి చెందిన వైసిపి నాయకులతో చర్చించడం జరిగిందని ఉలసా.కస్తూరయ్యా యాదవ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ వైసీపీ నాయకులు కర్లపూడి.బుజ్జయ్య, తదితర వైసిపి యువ నాయకులు ఉన్నారు.

## ఉడుముల కోటి రెడ్డి ని ఘనంగా సన్మానించిన మిత్రులు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలి



మార్కాపురం అక్టోబర్ 11 శ్రీ చక్రమార్కాపురం.వైసిపి స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ గా నియమితులైన మార్కాపురం పట్టణానికి చెందిన సీనియర్ నాయకులు ఉడుముల కోటిరెడ్డిని ఆయన కార్యాలయం నందు సన్నిహితులు శనివారం న మర్యాదపూర్వకంగా కలిసి దుశ్యాలవులతో ఘనంగా సన్మానించారు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉడుముల కోటిరెడ్డి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు..ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది రత్నం,సుబ్బారావు,పంబి వెంకటరెడ్డి,సయ్యద్ సాదిక్, వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.


## డాక్టర్ కళ్యాణ్ కుమార్ రెడ్డి ని సన్మానించిన పలువురు



మార్కాపురం. అక్టోబర్ 11 శ్రీ చక్రమార్కాపురం పట్టణంలోని ఎన్ఎస్ నగర్ నందు ఆరోగ్య హాస్పిటల్ ప్రారంభమై వంద రోజులు దిగ్విజయం గా పూర్తి చేసుకున్న శుభసందర్భంగా హాస్పిటల్ అధినేత డాక్టర్ కళ్యాణ్ కుమార్ రెడ్డి ని ప్రముఖ న్యాయవాది రత్నం,సుబ్బారావులు శనివారం న మర్యాదపూర్వకంగా కలిసి దృశ్యాలువతో ఘనంగా సన్మానించారు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెనుకబడ్డ పశ్చిమప్రాంతమైనమార్కాపురం లో ఉచిత మెడికల్ క్యాంపులు నిర్వహించి ప్రజలకు వైద్య సేవలు తక్కువ ఖర్చు తో అందించాలని సూచించారు..ఈ కార్యక్రమం లో ఉడుముల కోటి రెడ్డి,పంబి వెంకటరెడ్డి,సయ్యద్ సాదిక్,విరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### వివాహ కార్యక్రమంలో పాల్గొన్న జనసేన నియోజకవర్గ ఇన్చార్జి ఇమ్మడి

మార్కాపురం అక్టోబర్ 11 శ్రీ చక్రంమార్కాపురం నియోజకవర్గం నందు పలు వివాహ కార్యక్రమాలకు హాజరై వధూవరులను ఆశీర్వదించిన జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీ ఇమ్మడి కాశీనాథ్. ఈ కార్యక్రమాల్లో జనసేన నాయకులు విజయరావు నరసింహారావు, పిన్నెబోయిన శ్రీనివాసులు, బెల్లంకొండ గోపి, ఉమ్మడి రవీంద్ర, వెలుగు కాశీరావు, ఐతా సుబ్బిశెట్టి, శివ సింగ్, షాకీర్, ఫణీంద్ర, పిచ్చయ్య, ఓర్సు సత్యనారాయణ, ఓర్సు శంకరయ్య మరియు తదితరులు పాల్గొన్నారు



# రాధా ఫ్రెండ్ షిప్... బూమ్ రాంగ్ అవుతుందా

విజయవాడ అక్టోబరు 11, ఉమ్మడి ఏపీలో వంగవీటి కుటుంబానికి ఘనమైన చరిత్ర. వంగవీటి మోహన్ రంగా ఒక చరిత్ర సృష్టించారు. ప్రజా సంఘాల నాయకుడిగా విజయవాడలో తనకంటూ ఒక ముద్ర చాటుకున్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరి ఎమ్మెల్యేగా గెలిచారు. అయితే అయ్యింది ఒక్కసారి మాత్రమే అయినా.. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అయ్యారు. కాపు సామాజిక వర్గానికి అండగా నిలిచారు. అందుకే ఆయన చనిపోయి మూడున్నర దశాబ్దాలు అయినా ఆయన మాత్రం తెలుగు రాజకీయాల్లో సజీవంగా ఉన్నారు. అయితే ఆయన పేరుతో రాజకీయ పార్టీలు లబ్ది పొందుతున్నాయి తప్ప.. ఆయన వారసుడు వంగవీటి రాధాకృష్ణ మాత్రం లాభపడింది తక్కువ. దానికి ఆయన స్వయంకృతాపరాధం ఉంది. మనం తీసుకునే నిర్ణయాలు.. అనుసరించే వ్యూహం బట్టి రాజకీయాల్లో రాణింపు ఉంటుంది. ఈ విషయంలో మాత్రం ఆయన తొందరపాటు చర్యలే ఆయనకు ఈ పరిస్థితికి తెచ్చిపెట్టాయి.2004లో విద్యార్థి దశలో ఉన్నారు వంగవీటి రాధాకృష్ణ. ఆ సమయంలో పాదయాత్ర చేశారు రాజశేఖర్ రెడ్డి. వంగవీటి మోహన్ రంగ కుమారుడిగా గుర్తించి రాధాకృష్ణను ప్రోత్సహించారు. ఏకంగా అసెంబ్లీ టికెట్ ఇచ్చారు. ఆ ఎన్నికల్లో గెలిచిన రాధాకృష్ణ 3 పదుల వయసు లోనే అసెంబ్లీలో అడుగుపెట్టారు. అందరి దృష్టిని ఆకర్షించగలిగారు. అయితే 2009లో ఆయన చేసిన తప్పిదం శాపంగా మారింది. ప్రజారాజ్యం పార్టీలోకి వెళ్లిపోయారు రాధాకృష్ణ. రాజశేఖర్ రెడ్డి వద్దని వారించినా వినలేదు. ప్రజారాజ్యం పార్టీలో చేరి ఆ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. అదే ఎన్నికల్లో రెండోసారి కాంగ్రెస్ తరపున గెలిచి ఉంటే తప్పకుండా వంగవీటి రాధాకృష్ణ మంత్రి అయ్యేవారు. ఏపీ రాజకీయాల్లో బలమైన శక్తిగా ఎదిగేవారుఅయితే అదే ప్రజారాజ్యం పార్టీ కాంగ్రెస్లో విలీనం అయిన వేళ చాలా బాధపడ్డారు రాధాకృష్ణ. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరి ఆ పార్టీ తరఫున 2014 ఎన్నికల్లో పోటీ చేశారు. కానీ ఓడిపోయారు. వైసీపీ సైతం అధికారంలోకి రాలేదు. కనీసం రాధాకృష్ణకు గుర్తింపు దక్కలేదు. 2019 ఎన్నికల్లో వైసీపీ టికెట్ లభించలేదు. దీంతో తెలుగుదేశం పార్టీలో చేరిపోయారు రాధాకృష్ణ. అది మొదలు తెలుగుదేశం పార్టీలో కొనసాగుతూ వచ్చారు. మొన్నటి ఎన్నికల్లో కూటమి తరుపున ప్రచారం చేశారు. అయితే చంద్రబాబుతో పాటు లోకేష్ రాధాకృష్ణకు మంచి అవకాశం ఇవ్వాలని చూస్తున్నారు. కానీ ఇప్పుడు స్నేహితుల రూపంలో ఆయనకు ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉంది.వైసిపి హయాంలో కొడాలి నానితో పాటు వల్లభనేని వంశీ వ్యవహరించిన తీరు అందరికీ తెలిసిందే. వారిద్దరి ప్రవర్తన పై వైసీపీలో సైతం అభ్యంతరాలు ఉన్నాయి. అయితే వైసిపి అధికారంలో ఉన్నప్పుడు రాధాకృష్ణను ఆ పార్టీలోకి తీసుకెళ్లేందుకు ప్రయత్నించినట్లు వార్తలు వచ్చాయి. అదీ జరగలేదు. అయితే ఇప్పుడు రాధాకృష్ణకు మంచి అవకాశాలు దక్కే పరిస్థితి ఉన్న నేపథ్యంలో.. స్నేహం పేరిట వల్లభనేని వంశీతో పాటు కలవడానికి టిడిపి శ్రేణులు జీర్ణించుకోలేకపోతున్నాయి. వైసీపీ హయాంలో అధినేత చంద్రబాబుతో పాటు లోకేష్ ను తిట్టిన తిట్టు తిట్టకుండా తిట్టిన వ్యక్తులతో వంగవీటి రాధాకృష్ణ ఎలా కలుస్తారని టిడిపి శ్రేణులు ప్రశ్నిస్తున్నాయి. ఒకవైపు రాధాకృష్ణ రాజకీయ ఎదుగుదలకు సరైన నిర్ణయాలు తీసుకోలేదన్న అభిప్రాయాలు వ్యక్తం అవుతున్న తరుణంలో.. తన కెరీర్ కు ఇబ్బంది కలిగించే స్నేహాన్ని దూరం పెట్టడమే వినిపిస్తున్నాయి. రాజకీయాలు వేరు, స్నేహాలు వేరు అని అనవచ్చు. కానీ విపరీతమైన ధోరణిలతో వ్యవహరించే అటువంటి వారికి దూరంగా ఉండడం చాలా మేలు.


## నిర్మాణంలో ఉన్న 10 ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రభుత్వమే పూర్తిచేసి నిర్వహించాలి



మార్కాపురం అక్టోబర్ 11 శ్రీ చక్రమార్కాపురం జెవివి రాష్ట్ర అధ్యక్షులు,మాజీ ఎమ్మెల్సీ లక్ష్మణరావు రాష్ట్రంలో నిర్మాణంలో ఉన్న పది ప్రభుత్వ మెడికల్ కాలేజీలను పి పి పి పద్ధతిలో కాకుండా ప్రభుత్వమే అట్టి నిర్మాణాలుపూర్తిచేసినిర్వహించాలని జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు శాసనమండలి మాజీ సభ్యులు కేఎస్ లక్ష్మణరావు డిమాండ్ చేశారు. ఈరోజు ఆయన జెవివి రాష్ట్ర ఉపాధ్యక్షులు సి. హెచ్.జయప్రకాష్, రాష్ట్ర కార్యదర్శి పి.స్వరూపరెడ్డి,జిల్లా నాయకులు యు.వెంకట్రావు, జి.శ్రీనివాసరెడ్డి,బి.శ్రీరాములు,యస్.కె.బషీరున్నీసా బేగం తదితరులతో కలిసిమార్కాపురంలోనిరాయవరంలో నిర్మాణంలో ఉన్న మెడికల్ కాలేజీని సందర్శించి పరిశీలించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ మెడికల్ కాలేజీ ప్రధాన భవనం 70% పూర్తయినదని, బాలికల హాస్టల్ 80 శాతం నిర్మాణం జరిగిందని, ఆసుపత్రి భవనం పిల్లర్లుగ్రౌండ్లెవెల్వరకువేయబడినవని తెలిపారు. పశ్చిమ ప్రకాశంలో వెనుకబడిన ప్రాంతమైన మార్కాపురం,గిద్దలూరు,ఎర్రగొండపాలెం,దర్శి నియోజకవర్గాలకు ఈ మెడికల్కాలేజీమరియుహాస్పటల్ఒకవరంలాంటి దని,దానిని పిపిపి విధానంలోకిమార్చడంపేద,మధ్యతరగతిప్రజల ప్రయోజనా లకు భంగం కలిగించడమేనని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విధంగా వివిధ దశలలో ఉన్న 10 మెడికల్ కళాశాలలనిర్మాణాలను ప్రభుత్వమే పూర్తిచేసి, నిర్వహించాలని లక్ష్మణరావు డిమాండ్ చేశారు

# మోహన్ బాబు స్టోరీలో అదే నీతా

## కర్మ రిటర్న్స్



తిరుపతి, అక్టోబరు 11, (న్యూస్ పల్స్) కర్మ రిటర్న్స్ అన్న సిద్ధాంతం సినీ నటుడు మోహన్‌బాబుకు అతికినట్టు సరిపోతుందన్న అభిప్రాయం బలపడుతోంది వివిధ వర్గాల్లో. బాబూ? మోహన్ బాబూ రోజులు ఎప్పుడూ ఒకేలా ఉండవయ్యా?. ఇక కాస్కో అని ఏపీ ప్రభుత్వ పెద్దలు కూడా సంకేతాలు పంపుతున్నట్టు అంచనా వేస్తున్నారు తాజా పరిస్థితుల్ని దగ్గరగా గమనిస్తున్న వాళ్ళు. ఇక అసలు విషయానికొస్తే?.. దాదాపు దశాబ్దానికి పైగా టీడీపీ అధినేత చంద్రబాబు, మోహన్ బాబు మధ్య మాటల్లేవ్. గతంలో తెలుగుదేశం పార్టీకి సొంత మనిషిలా ఉండే మోహన్ బాబు?ఆ తర్వాత రకరకాల కారణాలతో దూరమై చాలా కాలంగా పార్టీతో, చంద్రబాబుతో విభేదిస్తున్నారు. ఆ క్రమంలోనే? 2019 అసెంబ్లీ ఎన్నికలకు ముందు వైసీపీకి జై కొట్టారాయన. అదే ఊపులో అప్పుడు సీఎం చంద్రబాబును గట్టిగా టార్గెట్ చేశారు.ఇంకా చెప్పాలంటేనాడు టీడీపీని ఓడించడమే లక్ష్యంగా పనిచేశారన్నది ఎక్కువ మంది అభిప్రాయం. కానీ? వైసీపీ అధికారంలోకి వచ్చాక ఆ పార్టీతో కూడా టచ్ మీ నాట్ అన్నట్లుగానే ఉన్నారు. అందుకు కారణాలు కూడా చాలానే ఉన్నాయట. తాను కోరుకున్న ఫ్యాన్ పార్టీ అధికారంలోకి రాగానే టీటీడీ ఛైర్మన్ లేదా రాజ్యసభ సీటు ఆశించారట మోహన్‌బాబు. ఆ రెండూ కాకున్నా? చివరికి ఫిలిం డెవలప్ మెంట్ బోర్డు ఛైర్మన్ పదవి అయినా కావాలని తెగ ఆరాటపడ్డారట అప్పట్లో. కానీ? నో యూజ్. ఏ పదవీ దక్కలేదు. పైగా అంతకు ముందు టీడీపీ ప్రభుత్వం ఉన్నప్పుడు ఏ ఫీజు రీ ఇంబర్స్‌మెంట్ బకాయిల కోసమైతే? తాను విద్యార్థులతో కలిసి రోడ్డెక్కారో? ఆ బకాయిల్ని కూడా పూర్తి స్థాయిలో ఇప్పించుకోలేక ఛీ ఇదా నా పరిస్థితి అంటూ చతికిలపడ్డారట పెదరాయుడు. జగన్ దగ్గర నా పరపతి అరచేతి మందాన ఉందని గొప్పలకు పోయిన మోహన్‌బాబుకు చివరికి తత్వం బోధపడి మెల్లిగా బీజేపీకి దగ్గరైనట్టు చెప్పుకుంటారు. తన విద్యా సంస్థలకు ఫీజు రీ ఇంబర్స్‌మెంట్ విషయంలో 2019 ఎన్నికలకు ముందు మోహన్ బాబు చేసిన హంగామా అంతా ఇంతా కాదు.నాటి టీడీపీ ప్రభుత్వాన్ని టార్గెట్ చేస్తూ?.విద్యార్థులతో కలిసి నడి రోడ్డు మీద కూర్చుని మోహన్‌బాబు చేసిన రచ్చ అంతా ఇంతా కాదు. ఆ విషయాన్ని ఇప్పటికీ గుర్తు చేసుకుని ఫైరైపోతుంటారు తమ్ముళ్ళు. ఆ ఎపిసోడ్‌లో ప్రతిపక్షంగా వైసీపీ చేసిన హడావిడికంటే?మోహన్‌బాబే చాలా ఎక్కువ చేశారన్న అభిప్రాయం ఇప్పటికీ బలంగా ఉందట ఉమ్మడి చిత్తూరు జిల్లా తెలుగుదేశం కేడర్‌లో. అందుకే ప్రస్తుతం ఆయన తమ మిత్రపక్షం బీజేపీకి దగ్గరైనా? సంబంధంలేని వ్యక్తిగానే చూస్తుంటారు. అదే సమయంలో మోహన్‌బాబు విషయంలో సీఎం చంద్రబాబు మెతక వైఖరి అవలంభిస్తున్నారంటూ అసహనం వ్యక్తం చేసే టీడీపీ లీడర్స్‌కు కూడా కొదవ లేదు. చంద్రబాబు వైఖరి వల్లే? ఛాన్స్ దొరికినప్పుడల్లా మోహన్ బాబు టీడీపీ మీద విషం చిమ్ముతూ ఉంటారని బహిరంగంగానే విమర్శిస్తుంటారు తమ్ముళ్ళు. కానీ? అదంతా పాత లెక్క అని చెబుతున్నాయట తాజా పరిణామాలు. పెదరాయుడికి ఊహించని షాక్ ఇచ్చింది ఏపీ ప్రభుత్వం. ఇది చూసిన కొందరు టీడీపీ కార్యకర్తలు అవునా? నిజమా? అని ముక్కున వేలేసుకుంటుంటే? ఇంకొందరు మాత్రం ఓ అడుగు ముందుకేసి ఇప్పటిదాకా ఒక లెక్క, ఇక నుంచి మరో లెక్క అంటూ సినిమా డైలాగ్స్ చెప్పేస్తున్నారటగతంలో ఏ ఫీజు రీ ఇంబర్స్‌మెంట్ కోసం రోడ్డెక్కి చంద్రబాబు, టీడీపీ మీద పెద్ద ఎత్తున విమర్శలు చేశారో? అవే నిధులు, కాలేజ్ ఫీజుల మళ్ళింపు వ్యవహారంలో ఇప్పుడు మోహన్‌బాబు ఇరుక్కోవడం చూసి కర్మ రిటర్న్స్ అంటే ఇదేనంటూ కామెంట్స్ చేస్తున్నారు టీడీపీ కార్యకర్తలు. మోహన్‌బాబు యూనివర్శిటీలో తమ దగ్గర అడ్డసుడిగా డబ్బులు పిండుకుంటున్నారంటూ.. విద్యార్థుల తల్లిదండ్రుల ఫిర్యాదుతో విచారణకు ఆదేశించింది ఉన్నత విద్యామండలి. విచారణ తర్వాత కాలేజీ మూసివేత, 15 లక్షల రూపాయల ఫైన్ తో పాటు విద్యార్థుల నుంచి వసూలు చేసిన అదనపు సొమ్ము 26 కోట్ల రూపాయలను 15 రోజుల లోపు తిరిగి చెల్లించాలని చెప్పడం మోహన్‌బాబు ఊహించని షాకేనంటున్నారు. దీంతో అవాక్కయిన టీడీపీ కేడర్? ఇది నిజంగా మన ప్రభుత్వమేనా? అలాంటి చర్యలకు ఆదేశించింది నిజవేనా అంటూ తమను తాము గిల్లి చూసుకుంటున్నారట.కొద్దిమంది చిత్తూరు జిల్లా సీనియర్స్ అయితే? ఈ విషయంలో చంద్రబాబు ప్రమేయం పెద్దగా ఉండకపోవచ్చని, అంతకు మించి లోకేష్ పూనుకుని గట్టిగా వ్యవహరించి ఉండవచ్చని అంచనా వేస్తున్నారు. తప్పును తప్పు అని చెప్పడానికి కూడా భయపడాల్సిన అవసరం లేదని, లోకేష్ ఆదేశాలతోనే ఉన్నత విద్యా మండలి స్వేచ్ఛగా విచారణ జరిపి ఈ తరహాలో కఠిన నిర్ణయం తీసుకుందన్న అభిప్రాయం ఉంది సీనియర్స్‌లో. మోహన్ బాబు గతంలో ఎలా వ్యవహరించాడో? అందరికీ తెలుసు కాబట్టే?. లోకేష్ తండ్రిలా కాకుండా ?. ఛాన్స్ దొరికింది కాబట్టి ఓ ఆటాడేసుకుంటున్నారన్న చర్చ గట్టిగా జరుగుతోంది జిల్లాలోదానికి తోడు మోహన్ బాబు రెండో కుమారుడు మంచు మనోజ్ సైతం నేరుగా లోకేష్‌ను పలుమార్లు కలసి తనతో నాన్న, అన్న ఎలా వ్యవహరించారో వివరించారట. కారణాలు ఏవైనాగానీ?. మోహన్‌బాబు విషయంలో చంద్రబాబులాగా కాకుండా?. లోకేష్ గట్టిగా నిర్ణయాలు తీసుకున్నారంటూ? ఉమ్మడి చిత్తూరు టీడీపీ కేడర్ ఖుషీగా ఉన్నట్టు సమాచారం. ఇదే విషయాన్ని సోషల్ మీడియా వేదికగా చర్చకు పెట్టేస్తున్నారు. మన్తో ఎంటర్‌టైన్‌మెంట్ మామూలుగా ఉ ఒడదు మరి అంటున్నారు టీడీపీ లీడర్స్. చినబాబు యాక్షన్‌కు పెదరాయుడు రియాక్షన్ ఎలా ఉ ంటుందోనని ఆసక్తిగా గమనిస్తున్నాయి రాజకీవర్గాలు.

# స్పోర్ట్స్ న్యూస్

## మోహ్సిన్ నఖ్వీపై వేటు.. పీసీబీ చీఫ్‌ను డైరక్టర్ పదవి నుంచి తొలగించనున్న ఐసీసీ!

ఆసియా కప్ ముగిసినా భారత జట్టుకు ట్రోఫీ అందించకపోవడంపై వివాదం ఇంకా కొనసాగుతూనే ఉన్నది. ఫైనల్ తర్వాత ఏసీసీ అధ్యక్షుడు, పాకిస్థాన్ క్రికెట్ బోర్డు చీఫ్ మోహ్సిన్ నఖ్వీ వ్యవహరించిన తీరు అందరికీ ఇంకా గుర్తు ఉండే ఉంటుంది. భారత జట్టు తన చేతుల మీదుగానే ట్రోఫీ అందుకోవాలన్న మంకు పట్టుతో ఉన్న నఖ్వీపై అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ చర్యలు తీసుకునే అవకాశం ఉన్నది. అతడిని గట్టిగా మందలించడం లేదా ఐసీసీ డైరెక్టర్ పదవి నుంచి తొలగించడం వంటి వాటిలో ఏదో ఒకటి చేయవచ్చని విశ్వసనీయంగా తెలుస్తున్నదని జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. వచ్చే నెలలో ఐసీసీ సమావేశం జరుగనుంది. ఈ సందర్భంగా ట్రోఫీని తీసుకుని నఖ్వీ బయటకు వెళ్లిన విషయాన్ని ప్రస్తావించనుంది. అతనిపై చర్యలు తీసుకోవాలని పట్టుబట్టనుందని పేర్కొన్నాయి. ఈ మేరకు బీసీసీఐ రంగం సిద్ధం చేసిందని పీటీఐ వెల్లడించింది.'పాక్ క్రికెట్ బోర్డు, నఖ్వీ ముమ్మందు ఎలా వ్యవహరిస్తారనేది చూడాలి. ట్రోఫీని తనవద్దే ఉంచుకుని, భారత్‌కు అప్పగించనని చెప్పే హక్కు నఖ్వీకి లేదు. ఆసియా కప్ టోర్నీకి




పాక్ అధికారిక ఆతిథ్యం ఇచ్చింది. విజేతగా నిలిచిన టీమ్‌కు ట్రోఫీని ఇవ్వాల్సిందేనని బీసీసీఐ స్పష్టం చేసింది. నఖ్వీ ధోరణి ఇలాగే కొనసాగితే మాత్రం బీసీసీ కఠిన చర్యలకు ఉపక్రమించే అవకాశాలు లేకపోలేదని' క్రికెట్ వర్గాలు పేర్కొన్నాయి.ఇదిలా ఉండగా నఖ్వీ మాత్రం ఆసియా కప్ ట్రోఫీని తన ఆజ్ఞ లేకుండా ఎవ్వరికీ ఇవ్వొద్దని ఆదేశించినట్టు ఏసీసీ వర్గాలు తెలిపాయి. 'ఆసియా కప్ ట్రోఫీ ఇప్పటికీ దుబాయ్‌లోని ఏసీసీ కార్యాలయంలోనే ఉంది. తన ఆదేశం లేకుండా ట్రోఫీని ఎక్కడికీ తీసుకెళ్లరాదని, ఎవ్వరికీ ఇవ్వరాదని ఆయన స్పష్టమైన ఆదేశాలిచ్చారు. బీసీసీఐకి గానీ భారత జట్టు నుంచి గానీ ఎవరైనా వస్తే తన చేతుల మీదుగానే ట్రోఫీని అందజేస్తానని ఆయన ఆదేశించారు' అని ఏసీసీ ప్రతినిధి ఒకరు చెప్పారు.ట్రోఫీ మీ సొంతం కాదు..ఆసియా కప్ గెలిచిన భారత జట్టుకు ట్రోఫీ ఇవ్వకపోవడాన్ని బీసీసీఐ తీవ్రంగా పరిగణించింది. ట్రోఫీ ఆసియా క్రికెట్ కౌన్సిల్ అధ్యక్షుడు మోహ్సిన్ నఖ్వీ సొంతం కాదని ఆగ్రహం వ్యక్తం చేసింది. గత నెల 30న దుబాయ్‌లో వాడీవేడిగా జరిగిన ఏసీసీ ఏజీఎంలో ట్రోఫీపైనే ప్రధానంగా చర్చ జరిగిన విషయం తెలిసిందే. బీసీసీఐ తరఫున హాజరైన ఉపాధ్యక్షుడు రాజీవ్ శుక్లా టీమ్ఇండియాకు ట్రోఫీ అందజేయకపోవడంతో పాటు బహుమతి ప్రదానోత్సవంలో నఖ్వీ వ్యవహరించిన తీరుపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఫైనల్‌లో గెలిచిన జట్టుకు ట్రోఫీని అందజేయాలి. అది ఏసీసీ ట్రోఫీ. ఎవరి వ్యక్తిగతం కాదని ఆయన స్పష్టం చేశారు.

## రోహిత్ భారీ సిక్స్.. సొంత లంబొర్గిని అద్దం బద్దలు

టీం ఇండియా మాజీ కెప్టెన్ రోహిత్ శర్మను మైదానంలో చూడక చాలాకాలమే అయింది. చివరిగా ఛాంపియన్స్ ట్రోఫీలో అతను పాల్గొని.. జట్టును విజేతగా నిలిపాడు. అయితే ఇప్పుడు రోహిత్ ఆస్ట్రేలియాతో జరిగే వన్డే సిరీస్ కోసం సిద్ధమవుతున్నాడు. కొద్ది రోజుల క్రితమే అతను బిసిసిఐ ఫిట్‌నెస్ టెస్ట్‌ని కూడా పాస్ అయ్యాడు. ఈ సిరీస్‌లో అతన్ని కెప్టెన్సీ నుంచి తప్పించి శుభ్‌మాన్ గిల్‌కు సారథ్య బాధ్యతలు అప్పగించిన విషయం తెలిసందే. కెప్టెన్సీ బాధ్యతలు లేకపోవడంతో రోహిత్ శర్మ ఈ సిరీస్‌లో పాత హిట్‌మ్యాన్‌ను చూపించాలని అభిమానులు ఉత్సాహంతో ఎదురుచూస్తున్నారు. అందుకు



తగినట్లే రోహిత్ కూడా ప్రాక్టీస్ చేస్తున్నాడు. మరిన్ని కనుగొనండి క్రీడా పరికరాలు ఆధ్యాత్మిక కంటెంట్ బ్రేకింగ్ న్యూస్ వ్యాపార సలహా సేవలు ఫీచర్స్ ఆర్టికల్స్ వార్తల సబ్‌స్క్రిప్షన్ లైఫ్ స్టైల్ అంతర్జాతీయ వార్తలు లైఫ్ స్టైల్ ఉత్పత్తులు తెలంగాణ వార్తాపత్రికలు చందా తాజాగా ముంబై మాజీ సహచరుడు అభిషేక్ నాయర్ అధ్వర్యంలో రోహిత్ సుమారు రెండు గంటల పాటు ప్రాక్టీస్‌లో పాల్గొన్నాడు. ఈ ప్రాక్టీస్‌లో అతడు భారీ షాట్లు ఆడుతూ కనిపించాడు. ఇందులో భాగంగా రోహిత్ కొట్టిన ఓ భారీ సిక్స్ దెబ్బకు బంతి వెళ్లి పార్కింగ్‌లో ఉన్న తన 4.57 కోట్ల విలువైన లంబోర్గిని కారు అద్దం బద్దలుకొట్టింది. శివాజీ పార్క్‌లో జరిగిన ఈ ప్రాక్టీస్‌లో రోహిత్‌ను చూసేందుకు అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ప్రాక్టీస్ ముగించుకొని వెళ్లిపోతున్న రోహిత్‌ను కలిసేందుకు ఓ చిన్నారి అభిమాని వచ్చాడు. అతడిని రోహిత్ సెక్యూరిటీ సిబ్బంది ఆపేందుకు ప్రయత్నించగా.. రోహిత్ వారిపై మండిపడ్డాడు. చివరికి ఆ చిన్నారితో రోహిత్ ముచ్చడించాడు. ఈ నెల 19 నుంచి భారత్, ఆస్ట్రేలియా మధ్య వన్డే సిరీస్ ప్రారంభం కానుంది. పెర్త్ వేదికగా తొలి వన్డే జరుగుతుంది.

## చాలా సార్లు చచ్చిపోవాలనుకున్నా: స్టార్ క్రికెటర్

జీవితంలో ఎదురైన అనూహ్య ఘటనతో చచ్చిపోవాలనుకున్నానని, పలుమార్లు ఆత్మహత్యాయత్నం కూడా చేశానని సౌతాఫ్రికా మహిళా ఓపెనర్ టాజ్మిన్ బ్రిట్స్ తెలిపింది. 2011లో జరిగిన కారు ప్రమాదంతో తన జీవితం ఒక్కసారిగా మారిపోయిందని ఆవేదన వ్యక్తం చేసింది. భారత్ వేదికగా జరుగుతున్న వన్డే ప్రపంచకప్ 2025లో టాజ్మిన్ బ్రిట్స్ అసాధారణ ప్రదర్శన కనబరుస్తోంది.భారత్‌తో గురువారం జరిగిన మ్యాచ్‌లో టాజ్మిన్ బ్రిట్స్(0) విఫలమైనా.. న్యూజిలాండ్‌పై భారీ శతకం సాధించింది. గత 6 వన్డేల్లో 4 సెంచరీలతో సూపర్ ఫామ్‌లో ఉంది. మహిళల వన్డే క్రికెట్‌లో అత్యంత వేగంగా ఏడు సెంచరీలు చేసిన బ్యాటర్‌గా మెగ్ లానింగ్‌తో సహా పలు రికార్డులను బద్దలుకొట్టింది. అయితే టాజ్మిన్ బ్రిట్స్ క్రికెట్ జర్నీ విభిన్నమైనది.వాస్తవానికి ఆమె అథ్లెటిక్స్ కెరీర్‌ను ఎంచుకుంది. జావెలిన్ త్రోయర్‌గా 2012 లండన్ ఒలింపిక్స్‌కు సిద్ధమైంది. 16 ఏళ్ల వయసులోనే ప్రపంచ అథ్లెటిక్స్ యూత్ ఛాంపియన్‌షిప్స్‌లో బంగారు పతకం సాధించింది. 2010 అథ్లెటిక్స్ వరల్డ్ ఛాంపియన్‌షిప్‌లో కాంస్య పతకం గెలిచి ఒలింపిక్స్‌కు అర్హత సాధించింది. కానీ లండన్ ఒలింపిక్స్‌కు కొన్ని నెలల ముందు బ్రిట్స్ ఘోర కారు ప్రమాదానికి గురైంది.ఈ ప్రమాదంలో ఆమెకు తీవ్ర గాయాలయ్యాయి. హిప్,పెల్విస్ ఎముకలు విరిగిపోయాయి. దాంతో ఆమె రెండు నెలల పాటు ఆసుపత్రిలోనే గడపాల్సి వచ్చింది. ఈ ప్రమాదం కారణంగా తన ఒలింపిక్ కల చెదిరింది. రోడ్డు ప్రమాదంలో అచేన స్థితిలో ఉన్న ఆమెను చూసి నడవడం కూడా కష్టమని అంతా అనుకున్నారు. కానీ ఓ స్నేహితుడి సూచనతో సరదాగా క్రికెట్ ఆడటం ప్రారంభించిన ఆమె.. ఆ తర్వాత కెరీర్‌గా ఎంచుకుంది. 2018లో అంతర్జాతీయ క్రికెట్‌లోకి అరంగేట్రం చేసి పరుగుల మోత మోగిస్తుంది. తాజాగా మాజీ క్రికెటర్ అంజుమ్ చోప్రాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో తన జీవిత ప్రయాణాన్ని గుర్తు చేసుకొని భావోద్వేగానికి గురైంది.'రోడ్డు ప్రమాదంతో నా జీవితం పూర్తిగా మారిపోయింది. ఆ రోజులను తలుచుకోవడమే కష్టంగా ఉంది. ఆ బాధను భరించలేక చచ్చిపోవాలనుకున్నాను. పలుమార్లు ఆత్మహత్యాయత్నం కూడా చేశాను. నిరంతరం నన్ను ఆత్మహత్య ఆలోచనలు వెంటాడేవి. కానీ నాకు నా తల్లిదండ్రులు అండగా నిలిచారు. ముఖ్యంగా మా అమ్మ నేను కోలుకోవడంలో కీలక పాత్ర పోషించింది. అయితే అది అంత సులువుగా జరగలేదు.ఓ రోజు నేను బార్‌లో కూర్చున్నప్పుడు నార్త్ వెస్ట్ క్రికెట్ కోచ్.. మహిళా క్రికెటర్ల కోసం వెతుకుతూ మా వైపు వచ్చాడు. నా ఫ్రెండ్స్ వెంటనే నేను క్రికెట్ ఆడుతానని ఆయనతో చెప్పారు. ఆ సమావేశం నా జీవితాన్ని మలుపు తిప్పింది. అయితే క్రికెట్‌లోకి వచ్చే ముందు నేను మళ్లీ జావెలిన్ త్రోయర్‌గా రాణించేందుకు ప్రయత్నించాను. కానీ ఆ దేవుడు నా విధిరాతలో క్రికెటర్ కావాలని రాసాడేమో.. అందుకే జావెలిన్ త్రోయర్ కావాల్సిన నేను క్రికెటర్ అయ్యాను.'అని టాజ్మిన్ బ్రిట్స్ చెప్పుకొచ్చింది. జీవితంలో ప్రతీ ఒక్కరికి రెండో ఛాన్స్ లభిస్తుందని, ఆ అవకాశం కోసం ఎదురు చూడాలని బ్రిట్స్ జీవిత ప్రయాణం సూచిస్తోంది.




## సాయి సుదర్శన్ పట్టిన క్యాచ్ చూడాల్సిందే..




న్యూఢిల్లీ: వెస్టిండీస్‌తో జరుగుతున్న రెండో టెస్టు మ్యాచ్‌లో సాయి సుదర్శన్ అద్భుతమైన క్యాచ్ పట్టుకున్నాడు. ఆ క్యాచ్‌తో అందర్నీ స్టన్ చేశాడు. షార్ట్ లెగ్‌లో ఫీల్డింగ్ చేస్తున్న సుదర్శన్.. వాస్తవానికి బ్యాటర్ కొట్టిన భారీ షాట్ నుంచి తప్పించుకోబోయాడు. కానీ ఆ బంతి సుదర్శన్ చేయికి తగిలి, అతని చేతుల్లోనే ఉండిపోయింది. ఈ ఘటనతో షాక్‌లోకి వెళ్లిపోయాడు బ్యాటర్ జాన్ క్యాంప్‌బెల్. రవీంద్ర జడేజా బౌలింగ్‌లో ఈ ఘటన చోటుచేసుకున్నది. లెన్త్‌లో పడిన బంతిని.. బలంగా స్వీప్ చేశాడు క్యాంప్‌బెల్. షార్ట్ లెగ్‌లో ఫీల్డింగ్ చేస్తున్న సుదర్శన్ కాస్త ముందుకు వంగి ఉన్నాడు. ఆ షాట్ కొట్టిన సమయంలో అతను బంతి నుంచి తప్పించుకోవాలనుకున్నాడు. కానీ ఆ బంతి నేరుగా అతని చేతుల్లోకి వెళ్లడం , ఆ వేగంలో అతను దాన్ని పట్టుకోవడం ఓ ఆశ్చర్యంగా జరిగిపోయింది.సాయి కుడిచేతికి గాయమైంది. దీంతో అతన్ని ఫీల్డింగ్ నుంచి మెడికల్ స్టాఫ్ తప్పించింది. క్యాంప్‌బెల్ 10 రన్స్ చేసి ఔటయ్యాడు. తాజా సమాచారం ప్రకారం వెస్టిండీస్ ఫస్ట్ ఇన్నింగ్స్‌లో 16 ఓవర్లలో వికెట్ నష్టానికి 44 రన్స్ చేసింది. చందర్‌పాల్ 16, అథనేజ్ 14 రన్స్‌తో క్రీజ్‌లో ఉన్నారు.

## టెస్టుల్లో శుభమన్ గిల్ పదో సెంచరీ



న్యూఢిల్లీ: కెప్టెన్ శుభమన్ గిల్‌మరో టెస్టు సెంచరీని తన ఖాతాలో వేసుకున్నాడు. ఢిల్లీలో వెస్టిండీస్‌తో జరుగుతున్న రెండో టెస్టులో రెండో రోజు అతను సెంచరీ నమోదు చేశాడు. టెస్టుల్లో అతనికి ఇది పదో సెంచరీ. ఈ ఏడాది అద్భుత ఫామ్‌లో ఉన్నాడు గిల్. అతను ఈ సంవత్సరం అయిదోసారి టెస్టుల్లో సెంచరీ కొట్టాడు. ఈ క్యాలెండర్ ఇయర్‌లో అత్యధిక రన్స్ చేశాడతను. 177 బంతుల్లో అతను సెంచరీ పూర్తి చేశాడు. టెస్టు కెప్టెన్‌గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత స్వదేశీ గడ్డపై తొలిసారి గిల్ సెంచరీ నమోదు చేశాడు.గిల్ సెంచరీతో ఇండియా స్కోరు ఫస్ట్ ఇన్నింగ్స్‌లో 500 మైలురాయి దాటింది. అయితే జురెల్ ఔటవ్వగానే ఇండియా తన తొలి ఇన్నింగ్స్‌ను 518 రన్స్ వద్ద డిక్లేర్ చేసింది. జురెల్ 44 పరుగుల వ్యక్తిగత స్కోరు వద్ద బౌల్డ్ అయ్యాడు. 129 రన్స్‌తో గిల్ నాటౌట్‌గా నిలిచాడు. ఇండియన్ బ్యాటర్లలో జైస్వాల్ 175, రాహుల్ 38, సుదర్శన్ 87, నితీశ్ 43, జురెల్ 44 రన్స్ చేశారు.తాజా సెంచరీతో కోహ్లీ పేరిట ఉన్న రికార్డును సమం చేశాడు గిల్. ఒక క్యాలెండర్ ఇయర్‌లో అయిదు సెంచరీలు కొట్టాడతను. 2017, 2018లోనూ విరాట్ కోహ్లీ క్యాలెండర్ ఇయర్‌లో అయిదేసి సెంచరీలు చేశాడు. ఇప్పుడు గిల్ ఒకే ఏడాది అయిదు సెంచరీలు కొట్టి రికార్డు సమం చేశాడు.

## లవర్ బాయ్ శుభ్‌మన్ గిల్‌కు లేడీ ఫ్యాన్ ప్రపోజ్!

భారత్ వర్సెస్ వెస్టిండీస్ మధ్య జరుగుతున్న రెండో టెస్ట్‌లో ఆసక్తికర ఘటన చోటు చేసుకుంది. టీమిండియా కెప్టెన్, సెంచరీ హీరో శుభ్‌మన్ గిల్‌కు ఓ లేడీ ఫ్యాన్ ప్రపోజ్ చేసింది. 'ఐ లవ్ యూ శుభ్‌మన్' అనే ప్లకార్డ్‌ను ప్రదర్శిస్తూ సిగ్గుపడింది. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు నెట్టింట వైరల్‌గా మారాయి. రెండో రోజు ఆటలో భాగంగా టీమిండియా బ్యాటింగ్ సందర్భంగా ఈ ఘటన చోటు చేసుకుంది.ఈ ప్రపోజ్‌పై ఫ్యాన్స్ ఫన్నీ కామెంట్ చేస్తున్నారు. లవర్ బాయ్ శుభ్‌మన్ గిల్‌కు ప్రపోజ్ చేయకుండా? ఎవరైనా ఉంటారా? అని ఒకరంటే.. సారా టెండూల్కర్‌కు తెలిస్తే ఆ అమ్మాయిని జుట్టు పట్టుకొని కొడుతుందని మరొకరు సెటైర్లు పేల్చుతున్నారు. టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీకి ఇలా ప్రేక్షకుల నుంచి ప్రపోజల్స్ వచ్చేవి. అతని స్థానాన్నిభర్తీ చేసిన గిల్.. పరుగుల మోతతో పాటు అమ్మాయిల మనసులను కూడా గెలుచుకున్నాడు.సచిన్ టెండూల్కర్ కూతురు సారా టెండూల్కర్‌తో శుభ్‌మన్ గిల్ ప్రేమలో ఉన్నట్లు చాలా రోజులుగా వార్తలు వస్తున్నాయి. గిల్ ఆడే మ్యాచ్‌లకు సారా టెండూల్కర్ హాజరు కావడం, ఈ ఇద్దరూ సీక్రెట్‌గా కలుసుకోవడం ఈ వార్తలకు బలం చేకూర్చింది. కానీ వీరి ప్రేమాయణం గురించి ఇప్పటి వరకు ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. గతంలో సారా అలీ ఖాన్‌తో కూడా గిల్ డేటింగ్ చేసినట్లు వార్తలు వచ్చాయి. అయితే ఇవన్నీ పుకార్లేనని శుభ్‌మన్ గిల్ స్పష్టం చేశాడు. ప్రస్తుతం తాను క్రికెట్‌తో తప్పా ఎవరితోనూ రిలేషన్‌లో లేనని పేర్కొన్నాడు.టీమిండియా టెస్ట్ కెప్టెన్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత గిల్ దుమ్మురేపుతున్నాడు. ఇంగ్లండ్ పర్యటనలో 700 ప్లస్ రన్స్ చేసిన గిల్.. వెస్టిండీస్‌తోనూ అదే జోరు కొనసాగిస్తున్నాడు. రెండో టెస్ట్‌లో సెంచరీ బాదిన గిల్ పలు రికార్డులను తన పేరిట లిఖించుకున్నాడు. వరల్డ్ టెస్ట్ ఛాంనియన్‌షిప్(డబ్ల్యూటీసీ) చరిత్రలో అత్యధిక శతకాలతో పాటు పరుగులు చేసిన భారత బ్యాటర్‌గా శుభ్‌మన్ గిల్ నిలిచాడు.ఈ మ్యాచ్‌లో టీమిండియా తొలి ఇన్నింగ్స్‌లో 134.2 ఓవర్లలో 5 వికెట్లకు 518 పరుగుల భారీ స్కోర్ వద్ద డిక్లేర్ చేసింది. ఓపెనర్ యశస్వి జైస్వాల్(258 బంతుల్లో 22 ఫోర్లతో 175), శుభ్‌మన్ గిల్(196 బంతుల్లో 2 సిక్స్‌లతో 16 ఫోర్లతో 129 నాటౌట్) శతకాలతో చెలరేగారు. నితీష్ కుమార్ రెడ్డి(54 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్స్‌లతో 43), ధ్రువ్ జురెల్(79 బంతుల్లో 5 ఫోర్లతో 44), కేఎల్ రాహుల్(54 బంతుల్లో 5 ఫోర్లు, సిక్స్‌తో 38) హాఫ్ సెంచరీలు చేజార్చుకున్నారు. వెస్టిండీస్ బౌలర్లలో జొమెల్ వారికన్(3/98) మూడు వికెట్లు తీయగా.. రోస్టన్ ఛేజ్ ఓ వికెట్ పడగొట్టాడు.






# కళ్ళ చుట్టూ డార్క్ సర్కిల్స్ ను కొబ్బరినూనె ద్వారా తొలగించుకోండి

మారుతున్న కాలానుగుణంగా కాలుష్యం దగ్గర నుండి కళ్ళప్పగించి చూసే గాడ్జెట్ స్క్రీన్ల వరకు అనేక అంశాలు కళ్ళ చుట్టూ నల్లటి వలయాలు చేరడానికి కారకాలుగా ఉన్నాయి. ఇవి మీ మొత్తం ముఖాన్ని నిస్తేజంగా చేయడమే కాకుండా నిర్జీవంగా కనిపించేలా చేస్తుంది. కళ్ళ కింద రక్తనాళాలు కుంచించుకు పోవడం, క్రమంగా రక్తప్రసరణ తగ్గడం కారణంగా ఈ సమస్య తలెత్తుతుంది. అధిక ఒత్తిడి, అధిక ధూమపానం మరియు మద్యపానం, నిద్ర లేకపోవడం, పర్యావరణ వినాశక కారకాలు, కాలుష్యం, కట్టెల పొయ్యి వాడకం లేదా ఇతర హార్మోన్ సమస్యలు వంటి వివిధ కారణాల వలన సహజంగా కంటి చుట్టూ నల్లటి వలయాలు ఏర్పడుతుంటాయి. కొబ్బరినూనె డార్క్ సర్కిల్స్ తగ్గించడంలో సహాయం చేస్తుందా ? కొబ్బరినూనె దాని ప్రభావవంతమైన వైద్య లక్షణాల కారణంగా కాస్మోటిక్ పరిశ్రమలో విస్తృతంగా ఉపయోగించబడుతూ ఉందని అందరికీ విదితమే. చర్మానికి ఉపశమనం కలిగించడంతో పాటు కంటి చుట్టూ ఏర్పడే నల్లటి వలయాలను తొలగించడంలో ఎంతగానో సహాయ పడుతుందని అధ్యయనాల సారాంశం. ప్రధానంగా కొబ్బరినూనె, చర్మంలో తేమ స్థాయిలను పెంచడం ద్వారా రక్తనాళాలని ఉద్దీపన గావించి, రక్త ప్రసరణ సజావుగా జరగడంలో సహాయపడడం ద్వారా, కంటి చుట్టూ ఏర్పడే నల్లటి వలయాలను తగ్గించగలవు. కొబ్బరినూనెలో ఉండే ఆరోగ్యకర కొవ్వు ఆమ్లాలు చర్మం లోపలి చొచ్చుకుపోయి వ్యాప్తి చెందడం ద్వారా, రక్తనాళాలకు పోషకాలను అందివ్వగలదని చెప్పబడింది. నిజానికి, డార్క్ సర్కిల్స్ చర్మంలో తేమ శాతం తగ్గి, అధికంగా పొడిబారడం కారణంగా ఏర్పడుతుంది. కొబ్బరినూనెలోని తేమ లక్షణాలు చర్మాన్ని హైడ్రేట్ చేయడంతో పాటు, తేమగా ఉంచడంలో సహాయపడుతుంది. క్రమంగా డార్క్ సర్కిల్స్ చికిత్సలో ఉత్తమంగా పనిచేస్తుంది. కొబ్బరి నూనెలోని విటమిన్ – ఇ, చర్మంపై ఫ్రీ రాడికల్స్ (స్వేచ్ఛారాశులు) ప్రభావాన్ని నిరోధిస్తుంది, మరియు ఎండవేడిమి నుండి చర్మాన్నిరక్షిస్తుంది. కొబ్బరి నూనె మసాజ్ : కొబ్బరి నూనెతో కళ్ళ కింద సున్నితంగా మసాజ్ చేయడం ద్వారా చర్మం డీహైడ్రేట్ సమస్యల నుండి బయటపడి, క్రమంగా తేమ స్థాయిలలో పెరుగుదలను చూస్తుంది. చర్మంలో తేమ స్థాయిలు పెరగడం కారణంగా, రక్తనాళాలు విచ్చుకునేలా చేయడంలో సహాయం చేస్తుంది, క్రమంగా రక్తప్రసరణ పెరిగి డార్క్ సర్కిల్స్ తగ్గుముఖం పడుతాయి. సాధారణ నీటితో ముఖాన్ని శుభ్రపరచుకుని, ముఖంపై తడిని తొలగించిన పిదప, కొబ్బరి నూనెను కళ్ళ చుట్టూరా వర్తించి, ఒక రాత్రి అలాగే ఉండనివ్వండి. మరుసటి ఉదయం చల్లని, లేదా గోరువెచ్చని నీటితో శుభ్రపరచండి. కొబ్బరి నూనె మరియు పసుపు : ఈ మిశ్రమం కంటి కింద రక్త నాళాలలో, రక్త ప్రవాహాన్ని మెరుగుపర్చడంలో సహాయపడుతుంది. ఒక గిన్నెలో 1 టేబుల్ స్పూన్ కొబ్బరి నూనెలో, చిటికెడు పసుపును కలిపి మిశ్రమంగా చేయండి. ఈ మిశ్రమాన్ని, మీ కళ్ళ క్రింద వలయాలు ఏర్పడిన ప్రాంతంలో వర్తించి, కనీసం 15 నిముషాల పాటు వదిలివేయండి. 15 నిమిషాల తరువాత ఒక కాటన్ బాల్ తీసుకుని, ముఖంపై మిశ్రమాన్ని తొలగించుటకు ఉపయోగించండి. పసుపును ఉపయోగించే క్రమంలో వీలైనంత తక్కువగా ఉపయోగిస్తున్నారని నిర్ధారించుకోండి. లేకపోతే, చర్మం మీద పసుపు రంగు పేరుకునే అవకాశాలు ఉన్నాయి. యాంటి బయాటిక లక్షణాలు ఉన్నాకూడా, పసుపులో చర్మంతో మిళితమైపోయే లక్షణాలు కూడా ఉన్నాయి. కావున వీలైనంత తక్కువ వినియోగించడం మంచిది. కొబ్బరినూనె మరియు బాదంనూనె : బాదం నూనెలో ఉండే విటమిన్ ఇ చర్మంపై ఫ్రీ రాడికల్స్ కలిగించే నష్టాన్ని, నివారించడంలో ఉత్తమంగా సహాయపడుతుంది. కొబ్బరి నూనెతో పాటుగా దీనిని ఉపయోగించినప్పుడు, కంటి చుట్టూ ఏర్పడిన వలయాలను తొలగించడంలో ప్రభావవంతంగా పని చేయగలదని సూచించబడింది. కొబ్బరి నూనె మరియు బాదం నూనెను సమాన భాగాలుగా తీసుకోండి. ఈ రెండింటిని కలపండి. కళ్ళ క్రింద ఈ మిశ్రమాన్ని వర్తించి, రాత్రిపూట దాన్ని వదిలివేయండి. మరుసటి ఉదయం సాధారణ నీటితో ముఖాన్ని శుభ్రపరచుకోండి. కొబ్బరి నూనె మరియు ఎసెన్షియల్ ఆయిల్ : కొబ్బరి నూనెలో, ఏదైనా ఎసెన్షియల్ ఆయిల్ చుక్కలను జతచేసి వినియోగించినప్పుడు, అది చర్మంలోనికి పూర్తిగా చొచ్చుకుని పోయి, తేమను పెంచడంలో మరింత ప్రభావవంతంగా పనిచేస్తుందని చెప్పబడింది. ఒక గిన్నెలో, సమాన మోతాదులో కొబ్బరి నూనె, మరియు మీకు నచ్చిన ఫ్లేవర్లోని




ఎసెన్షియల్ ఆయిల్ జతచేసి మిశ్రమంగా చేయండి. ఈ ఎసెన్షియల్ ఆయిల్, లావెండర్, శాండల్-వుడ్, జాస్మిన్, గ్రేప్-సీడ్ ఆయిల్ మొదలైన రూపాలలో మార్కెట్లో లభిస్తుంది. ఒక కాటన్ బాల్ తీసుకుని, కొబ్బరినూనె మరియు ఎసెన్షియల్ ఆయిల్ మిశ్రమంలో ముంచి మీ కళ్ళ చుట్టూ మిశ్రమాన్ని వర్తించి, 2-3 గంటల పాటు వదిలివేయండి. లేదా మెరుగైన ఫలితాల కోసం ఒక రాత్రి పూర్తిగా వదిలివేయవచ్చు కూడా. మరుసటి ఉదయం చల్లని నీటితో శుభ్రం చేయడం ద్వారా ఉత్తమ ఫలితాలను పొందవచ్చు.

# ముఖం మీది వెంట్రుకలు చర్మం లోపలికి పెరుగుతున్నాయా ? ఈ చిట్కాలు పాటించండి

సాధారణంగా ఒకప్పుడు ప్రజలు క్లీన్ షేవింగ్ ఇష్టపడే వారు. కానీ రాను రాను గడ్డం పెంచుకోడానికే సుముఖత వ్యక్తం చేస్తున్నారు. కొందరైతే మరో అడుగు ముందుకు వేసి, మీసాలు, గడ్డాలకు కూడా స్టైల్స్ ఉండేలా ఏర్పాట్లు చేసుకుంటున్నారు. దీనికి కారణం, గడ్డం పూర్తిగా తొలగించినప్పుడు, చర్మం నేరుగా సూర్యునికి ప్రభావితమై చర్మ సంబంధ సమస్యలు వస్తాయని, లేదా స్టైల్, లేదా మొటిమలు కనపడకుండా దాచే ప్రయత్నంగా కూడా కావొచ్చు.

మీరు క్లీన్ షేవింగ్ చేసినప్పుడు, ఒక్కోసారి చిన్ని చిన్ని మొటిమల వలె చర్మం మీద కనిపిస్తూ ఉంటాయి. నిజానికి ఇవి మొటిమలు కావు, సరిగ్గా పెరగని లేదా చర్మం లోపలికి పెరిగిన వెంట్రుకల ఆనవాళ్ళుగా ఉంటాయి. ఇలా లోపలికి పెరిగిన వెంట్రుకలు వంకరగా ఉండడంతో పాటు చర్మం లోపలికి పెరగడం ద్వారా మొటిమల వలె కనిపిస్తుంటాయి.ఇలా చర్మం లోపలికి పెరిగిన వెంట్రుకలు (ఇన్గ్రోన్ హెయిర్) ఒక ఎరుపు రంగు బంప్ వలె ఏర్పడుతాయి. ఇవి మొటిమలను పోలి ఉంటాయి, కొన్ని సమయాల్లో బాధాకరంగా కూడా ఉండవచ్చు. మరియు ఆప్రాంతంలో చికాకు, నొప్పి, దురద మాత్రమే కాకుండా, క్రమంగా వాపుకు కూడా కారణమవుతుంటుంది. షేవింగ్ చేసినప్పుడు, ఇటువంటి రెడ్ బంప్స్ వారి గడ్డం మీద, బుగ్గలు లేదా మెడ ప్రాంతంలో కనపడడం సాధారణంగా ఉంటుంది.నిజానికి ఇది అంత భయపడాల్సిన తీవ్రమైన విషయం కాదు కానీ దురద మరియు నొప్పి కలిగే అవకాశాలు ఉన్నాయి. అదృష్టవశాత్తూ ఇటువంటి సమస్య నుండి బయటపడే క్రమంలో భాగంగా, కొన్ని గృహ చిట్కాలు కూడా అందుబాటులో ఉన్నాయి. అవేమిటో చూడండి. లోపలికి పెరిగే జుట్టు సమస్యను చికిత్స చేసేందుకు సహాయపడే గృహ చిట్కాలు :1. టీ ట్రీ ? ఆయిల్ : 1. టీ ట్రీ ? ఆయిల్ :టీ ట్రీ – ఆయిల్లో క్రిమినాశక తత్వాలు, యాంటీ బాక్టీరియల్ మరియు యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు అధికంగా ఉంటాయి. ఇది షేవ్ చేసిన తర్వాత కనపడే మొటిమలను చికిత్స చేయడానికి మరియు ఇన్ఫెక్షన్ నివారించడానికి సహాయపడుతుంది. నొప్పిని మరియు మంటను తగ్గిస్తుంది.ఎలా తయారు చెయ్యాలి :? 5 చుక్కల టీ ట్రీ – ఆయిల్, 2 టేబుల్ స్పూన్ల శుద్ధిచేసిన నీటికి (మినరల్ వాటర్) జోడించండి.? ఈ రెండింటినీ బాగా కలపండి మరియు షేవింగ్ చేసి శుభ్రపరచిన తర్వాత, చర్మం మీద అప్లై చేసి, 10 నిముషాల పాటు వదిలివేయండి. తర్వాత, మోస్తరు నీటితో ఆ ప్రాంతాన్ని శుభ్రం చేయండి.? మంచి ఫలితాల కోసం వారంలో కనీసం ఒకటి లేదా రెండుసార్లు చేయండి.2. ఉప్పు : 2. ఉప్పు :పుప్పొడి లేదా బ్యాక్టీరియా సంబంధిత ఇన్ఫెక్షన్స్ అడ్డుకోవటానికి ఉప్పు సహాయపడుతుంది. వాపును తగ్గించడం ద్వారా నివారణను ప్రోత్సహిస్తుంది.తయారు చేసే విధానం ? కప్పులో గోరువెచ్చని నీటిని తీసుకుని 1 స్పూన్ ఉప్పు వేసి బాగా కలపండి.? ఈ మిశ్రమంలో ఒక కాటన్ బాల్ ముంచి, ప్రభావిత ప్రాంతం నందు సున్నితంగా రుద్దండి.? కొన్ని నిమిషాల పాటు వదిలివేసిన తర్వాత, సాధారణ నీటితో శుభ్రపరచండి.? సమస్య పూర్తిగా పోయేవరకు రోజులో కనీసం రెండు మార్లు చేయండి.3. తేనె : 3. తేనె :తేనె యాంటీ బాక్టీరియా లక్షణాలను కలిగి ఉంటుంది, ఇది బాక్టీరియాను పెరగకుండా ఆపే శక్తిని కలిగి ఉంటుంది. దీనివల్ల ప్రభావిత ప్రదేశాన్ని ఇన్ఫెక్షన్స్ బారినుండి నివారించగలుగుతుంది. తేనెలోని యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు, వాపును తగ్గించడంలో ఎంతగానో సహాయం చేస్తాయి.చికిత్సా విధానం :? ప్రభావిత ప్రాంతం నందు ఒక పొరలా సేంద్రీయ తేనెను వర్తించండి.? 10 నిముషాల పాటు వదిలివేసిన తర్వాత, చల్లటి నీటితో శుభ్రం చేయండి.? సమర్థవంతమైన ఫలితాలకోసం రోజులో కనీసం మూడు సార్లు చేయడం ఉత్తమంగా చెప్పబడుతుంది.4. వెచ్చని నీరు లేదా ఐస్ క్యూబ్ : 4. వెచ్చని నీరు లేదా ఐస్ క్యూబ్ :ప్రభావిత ప్రాంతంలో సాధారణ లేదా తీవ్రమైన నొప్పిని ఎదుర్కొంటే, వెచ్చని నీటితో అద్దినట్లుగా చేయడం, మరియు కొంచం వెచ్చని నీటిని తాగడం ద్వారా, రక్త ప్రసరణ వేగం మెరుగుపడి, ప్రభావిత ప్రాంతాన్ని శుభ్రపరచడంలో, మరియు నొప్పినుండి ఉపశమనం ఇవ్వడంలో సహాయం చేస్తుంది.తరచుగా చేయడం మూలంగా రెడ్ బంప్స్ నివారించడంలో సహాయపడుతుంది. ఐస్ క్యూబ్స్ వాడకం కూడా నొప్పి, ఎర్రబారడం మరియు వాపు వంటి సమస్యలను తగ్గిస్తుంది. కనుక ఐస్ క్యూబ్ కూడా ప్రయత్నించవచ్చు. మీరు ఫలితాలు పొందే వరకు అప్పుడప్పుడు ఈచర్యను కొనసాగించండి.5. షుగర్ స్క్రబ్ అద్భుతం, 4 వారాల్లో 23 కేజీలు తగ్గాడు ఈ మాంత్రిక చిట్కాతో! 10.75% బఇనీతీవ. బట్టతలపై జుట్టు తిరిగి పెరిగేందుకు భారతీయులు ఉపయోగించే కొత్త విధానం 5. షుగర్ స్క్రబ్లోపలికి పెరిగిన వెంట్రుకల సమస్యను నివారించడానికి సూచించబడిన చిట్కాలలో ఉత్తమమైనదిగా షుగర్ స్క్రబ్ ఉంది. మృతకణాలను లేదా మృత చర్మాన్ని తొలగించడం, మరియు చర్మం లోపలికి పెరిగిన జుట్టు వెలుపలికి వచ్చేందుకు సహాయం చేయడంలో అద్భుతమైన ప్రయోజనాలను కలిగిఉంటుంది.ఎలా తయారు చెయ్యాలి :? ఒక కప్పు తెల్లచక్కెరను,½ కప్పు ఎక్స్ట్రా వర్జిన్ ఆలివ్ నూనెతో జోడించండి.? టీ ట్రీ-ఆయిల్ యొక్క కొన్ని చుక్కలను అందులో వేసి బాగా కలపాలి.? ప్రభావిత ప్రాంతంలో దీనిని వర్తించి, శాంతముగా మర్దన చేయండి.? గోరు వెచ్చని నీటితో ముఖాన్ని శుభ్రపరచండి.? ఉత్తమ ఫలితాలకు వారంలో కనీసం ఒకటి లేదా రెండుసార్లు చేయండి.6. బేకింగ్ సోడా: 6. బేకింగ్ సోడా:బేకింగ్ సోడా అంతర్గత ఆరోగ్య, మరియు యాంటీ బాక్టీరియల్ లక్షణాలను కలిగి ఉంటుంది. క్రమంగా ఇది ఎర్రబారడాన్ని తగ్గించి, వెంట్రుకలు లోనికి చొచ్చుకుని పోకుండా నిరోధిస్తుంది.తయారు చేయు విధానం:? 1 టేబుల్ స్పూన్ బేకింగ్ సోడాను, 1 కప్ నీటితో కలపాలి.? ఈ ద్రావణంలో ఒక కాటన్ బాల్ ఉంచి, ప్రభావిత ప్రాంతానికి వర్తించండి.? 5 నిముషాల పాటు వదిలివేసిన తర్వాత, చల్లటి నీటితో శుభ్రం చేయవలసి ఉంటుంది.? ఉత్తమ ఫలితాల కోసం రోజులో రెండు నుండి మూడుసార్లు చేయండి.7. జుట్టు చర్మంలోనికి పెరుగకుండా నివారించడానికి చిట్కాలు 7. జుట్టు చర్మంలోనికి పెరుగకుండా నివారించడానికి చిట్కాలు? జుట్టు చర్మంలోనికి పెరుగకుండా, సమస్య తీవ్రతను తగ్గించడానికి ఒక శుభ్రమైన సింగిల్ బ్లేడ్ రేజర్ ఉపయోగించండి.?



# హెల్తీ హెయిర్ కోసం బొప్పాయి హెయిర్ మాస్క్ ను ట్రై చేయండి

సరైన జాగ్రత్తలు తీసుకోకపోతే, మీ జుట్టు యొక్క సహజసిద్ధ ప్రకాశక తత్వాలు రోజురోజుకీ తరిగిపోతాయి అనడం జగమెరిగిన సత్యం. క్రమంగా, మీ జుట్టు మందకొడిగా, జీవం లేనిదిగా మరియు గడ్డి వలె తయారవుతుంది. మరియు ఈ జుట్టు సంబంధించిన సమస్యల నుండి బయటపడే క్రమంలో భాగంగా, మనం తరచుగా సెలూన్లకు వెళ్ళడం, అనేక చికిత్సలకు ఉపక్రమించడం మరియు అనేక సూపర్ మార్కెట్లు, బ్యూటీ స్టోర్స్ తిరిగి ఉత్పత్తులను కొనుగోలు చేయడం వంటివి చేస్తుంటాము. కానీ కోల్పోయిన జుట్టును తిరిగి పొందడానికి ఇటువంటి రసాయనాల వాడకాన్ని అనుసరించడం, ఆశించిన ఫలితాలను ఇవ్వకపోగా, దుష్ప్రభావాలను కలుగజేస్తూ ఆర్థికంగా కూడా నష్టాన్ని కలుగజేస్తుంది. కావున ముందుగా గృహ చిట్కాల మీద శ్రద్ధ వహించడం ద్వారా, ఇటువంటి దుష్ప్రభావాల నుండి బయటపడే అవకాశాలు ఉన్నాయి. అయినా మీ ఇంటిలోనే అద్భుతమైన సౌందర్య సాధనాలు ఉన్నప్పుడు, వేలకు వేలు రసాయనిక ఉత్పత్తులకు వినియోగించడం వృధానే అవుతుంది. అవునా కాదా ? కొన్ని క్లిష్టమైన పరిస్థితుల్లో మాత్రమే వైద్యుని సూచనలను అనుసరించి చికిత్స తీసుకోవలసి ఉంటుంది. అవి జన్యు సంబంధిత, లేదా ఇతర అనారోగ్య కారణాల వలన కలిగే సమస్యలుగా ఉంటాయి. కానీ అధిక శాతం సమస్యలను ఇంటి చిట్కాలతోనే తొలగించుకోవచ్చు. ఇతర రసాయనిక ఉత్పత్తుల కన్నా, ఇవే అద్భుతంగా పనిచేస్తాయి కూడా. ఈ వ్యాసంలో, డై పపయా హెయిర్ మాస్క్ గురించి చెప్పడం జరిగింది. అది మీ జుట్టు యొక్క ప్రకాశక తత్వాలను పునరుద్ధరిస్తుంది మరియు జుట్టు ఆరోగ్యాన్ని కాపాడి, పునరుజ్జీవనం గావిస్తుంది. ఈ హెయిర్ మాస్క్ ఎలా తయారు చేయాలో చూద్దాం. ఆరోగ్యకరమైన జుట్టును పొందడం కోసం ఈ డై-పపయా (బొప్పాయి) హెయిర్-మాస్క్ ప్రయత్నించండి : 1. డై పపయా హెయిర్ ? మాస్క్ : కావలసిన పదార్థాలు :½ కప్పు పండిన బొప్పాయి½ కప్పు కొబ్బరి పాలు 1 టీస్పూన్ తేనె తయారుచేయు విధానం : 1. బాగా పండిన



బొప్పాయిని తీసుకుని, దాని తొక్కను తొలగించండి. 2. చిన్న చిన్న ముక్కలుగా కట్ చేసి ఒక బ్లెండర్లో ఉంచండి. 3. తరువాత, బ్లెండర్లోకి తాజా కొబ్బరి పాలను జోడించండి. 4. చివరగా, బ్లెండర్లో కొన్ని చుక్కల ముడి తేనెను జోడించండి. 5. మృదువుగా పేస్ట్ వలె తయారయ్యే వరకు కలుపుతూ ఉండండి. 6. తర్వాత ఈ మిశ్రమాన్ని శుభ్రమైన గిన్నెలోకి తీసుకోండి. ఎలా అప్లై చేసుకోవాలి : 1. మీ జుట్టును విభాగాలుగా విభజించండి. 2. ఒక సున్నితమైన బ్రష్ సహాయంతో మీ జుట్టు విభాగాల్లో బొప్పాయి మాస్క్ వర్తించడం ప్రారంభించండి. 3. మీరు మీ జుట్టు యొక్క మూలాల నుండి జుట్టు కొనల వరకు మాస్క్ వర్తించారని నిర్ధారించుకోండి. 4. 30 నుండి 45 నిముషాల పాటు పొడిబారే వరకు అలాగే వదిలివేయండి. వీలయితే మీ జుట్టును కవర్ చేయడానికి షవర్ టోపీని ఉపయోగించండి. 5. 45 నిమిషాల తరువాత సల్ఫేట్ రహిత షాంపూతో, సాధారణ నీటిలో మీ జుట్టును శుభ్రపరచండి. లేదా సీకాయ వంటి సహజసిద్ధ పదార్థాలతో తలస్నానం చేయండి. 6. వారంలో కనీసం ఒకరోజు ఈ పద్ధతిని అవలంభించడం ద్వారా ఉత్తమమైన ప్రయోజనాలను పొందగలరని సూచించబడినది. 2. బొప్పాయి యొక్క ప్రయోజనాలు : బొప్పాయి జుట్టు పెరుగుదలను ఆరోగ్యకర రీతిలో జరిగేలా ప్రోత్సహిస్తుంది. మరియు జుట్టును మృదువుగా, మెరిసేలా చేయడంలో ప్రభావాలను కలిగి ఉంటుంది. బొప్పాయి, మెగ్నీషియం, రాగి, పొటాషియం మరియు ం, అ విటమిన్లు వంటి పోషకాలను సైతం కలిగి ఉంటుంది. ఇవి జుట్టు పెరుగుదలను ప్రోత్సహిస్తాయి. చుండ్రు నివారణకు కూడా గొప్ప పరిష్కారంగా ఉంటుంది. బొప్పాయి, తలపై కాలుష్యం వంటి అంశాల కారణంగా తలెత్తే చర్మ వ్యాధులని నిరోధించడానికి సహాయపడే ఎంజైమ్స్ కలిగి ఉంటుంది. చిన్న మొత్తంలో ఉపయోగించినప్పుడు నిర్జీవమైన జుట్టుకు జీవాన్నిచ్చే కండిషనర్ వలె పనిచేస్తుంది కూడా. 3. కొబ్బరిపాల ప్రయోజనాలు : సౌందర్య సాధనాలలో కొబ్బరి నూనె ప్రయోజనాలు అందరికీ తెలిసినవే. ముఖ్యంగా జుట్టు సంబంధిత సమస్యలను రూపుమాపేందుకు ఉత్తమమైన ప్రయోజనాలను కలిగి ఉంటాయని చెప్పబడింది. కొబ్బరి పాలు విటమిన్ ఇ మరియు ఆరోగ్యకర ఊఆఒ కొవ్వులను కలిగి ఉంటాయి. కొబ్బరి పాలు జుట్టు మెరుపును పునరుద్ధరించేలా, జుట్టు కుదుళ్ళలోనికి చొచ్చుకుపోతాయి. మీ జుట్టును మసాజ్ చేయడానికి కొబ్బరి పాలను ఉపయోగించడం ద్వారా, స్కాల్ప్ మరియు చుండ్రు వంటి సమస్యల నుండి సానుకూల ఫలితాలను పొందవచ్చు. డాక్టర్లు విస్తుపోయారు! అద్భుత ఉత్పత్తితో 4 వారాల్లో 23 కేజీలు తగ్గాడు! 100కిలోల నంచి 64 కిలోలకు, కేవలం 30 రోజుల్లోనే ఉ 4. తేనెతో కూడిన ప్రయోజనాలు : తేనే మీ జుట్టుకు ఒక సహజ సిద్ధ మాయిశ్చరైజర్ వలె పరిగణించబడుతుంది. క్రమంగా మృదువైన మరియు పోషకమయమైన జుట్టును పొందడంలో ఉత్తమంగా పని చేస్తుంది. దీనిలోని అనామ్లజనకాలు ఈ ఫలితాలకు కారణం. మీ రెగ్యులర్ షాంపూలో కొన్ని చుక్కల తేనెను జత చేయడం ద్వారా కూడా జుట్టుకు పోషకాలను అందివ్వవచ్చు. ఇది మీ చర్మాన్ని తేమగా ఉంచడంలో సహాయపడుతుంది. ఈ వ్యాసం మీకు నచ్చినట్లయితే మీ ప్రియమైన వారితో పంచుకోండి. ఇటువంటి అనేక ఆసక్తికర, ఆహార, ఆరోగ్య, జీవన శైలి, ఆద్యాత్మిక, వ్యాయామ, లైంగిక తదితర విషయాల కోసం బోల్డ్స్కై పేజీని తరచూ సందర్శించండి. ఈ వ్యాసంపై మీ అభిప్రాయాలను, వ్యాఖ్యలను క్రింది వ్యాఖ్యల విభాగంలో తెలియజేయండి.

# ముఖంపై చర్మరంధ్రాలు అధికంగా ఉన్నాయా ? అయితే ఈ ముల్తాని మట్టి మరియు నిమ్మ ఫేస్ ?పాక్ ప్రయత్నించండి.

మన చర్మం – ముఖ్యంగా మన ముఖం, మెడ మరియు వీపు పైభాగం ? ఎక్కువ స్థాయిలో దుమ్ము, ధూళి మరియు వాహన కాలుష్యానికి ప్రతిరోజూ బహిర్గతమవుతుంది. వీటికి తోడుగా శరీరంలో కించిత్తు సారం కూడా లేకుండా పీల్చిపిప్పి చేసే సూర్యుడు ఎటుతిరిగీ ఉన్నాడు. క్రమంగా ఈ కారకాలు మన చర్మాన్ని నిస్తేజంగా చేయడంతో పాటు, తరచుగా జిడ్డు సమస్యలకు, మృతకణాలు పెరగడానికి, మరియు చర్మ రంధ్రాలకు కూడా కారణంగా పరిణమిస్తుంటుంది. అటువంటి సమయాల్లో వాటిని తగ్గించుకునే ప్రయత్నాల మీద దృష్టి సారించడం జరుగుతుంటుంది. క్రమంగా జిడ్డు చర్మం నుండి ఉపశమనం పొందడం మరియు మృత కణాలను చర్మ రంధ్రాల నుండి తొలగించడం మీద ఎక్కువగా ఫోకస్ పెడుతాము. అవునా? కొందరైతే తీవ్ర స్థాయిలో చర్మ సంబంధిత సమస్యలను ఎదుర్కొంటూ కెమికల్ పీలింగ్, బొటాక్స్ వంటి రసాయనిక చికిత్సా విధానాలకు సైతం మొగ్గుచూపే పరిస్థితులు నెలకొంటున్నాయి. ఈ క్రమంలో భాగంగా రసాయనిక ఉత్పత్తుల మీద ఆధారపడకుండా, కొన్ని చిన్న చిన్న గృహ చిట్కాలతోనే సమర్థవంతమైన ఫలితాలు పొందగలిగే అవకాశాలు కూడా ఉన్నాయని మరచిపోకూడదు. ఎప్పటికప్పుడు సాధారణ నీటితో ముఖాన్ని శుభ్రపరచుకోవడం అన్నిటికన్నా



ముఖ్యమైన చర్య. ఇది మీ చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచడమే కాకుండా చర్మం డీ హైడ్రేట్ కాకుండా చేస్తూ, మృతకణాల బారినుండి కాపాడుతుంది. కానీ కేవలం నీటితో ముఖం కడిగితే సరిపోతుందా ? అస్సలు కాదు! చర్మరంధ్రాలను దూరం చేయడానికి కొన్ని అదనపు చర్యలకు కూడా ఉపక్రమించవలసి ఉంటుంది. ముఖ్యంగా ఇంట్లో సహజసిద్ధమైన పదార్థాలతో చేయగలిగే హోమ్-మేడ్ ఫేస్ మాస్క్. ఇంటి చిట్కాలతో చర్మ రంధ్రాల నుండి ఉపశమనం! ఎలా ? ఇంటిలోనే తయారుచేసే ఈ ఫేస్ మాస్క్లు మీ వంటగదిలోని కొన్ని సాధారణ ప్రాథమిక పదార్థాలను ఉపయోగించి తయారు చేస్తారు. ఇవి తక్కువ ఖర్చుతో కూడుకుని, సమర్థనీయమైన ఫలితాలను ఇచ్చే విలా ఉంటాయి. మరియు తయారు చేయడం ఎంత సులభమో, వినియోగించడం కూడా అంతే సులభంగా ఉంటుంది. రసాయనాలు లేని గృహోపకరణాల నుండి, ఎంపిక చేయబడిన పదార్థాల నుండి తయారు చేసే మాస్క్ కాబట్టి, ఎటువంటి రసాయనిక దుష్ప్రభావాలు కూడా తలెత్తనివిగా ఉంటాయి.



# సినిమా



# మళ్లీ అదే తప్పు చేస్తున్న శ్రీ లీల..



టాలీవుడ్ సినీ ఇండస్ట్రీలో యంగ్ హీరోయిన్ గా పేరు సొంతం చేసుకున్న ఈమె.. ఇప్పుడు భాషతో సంబంధం లేకుండా వరుస అవకాశాలు అందుకుంటూ బిజీగా మారిపోయింది. వరుస అవకాశాలు అయితే వస్తున్నాయి కానీ సక్సెస్ రేట్ మాత్రం నిల్ అని చెప్పడంలో సందేహం లేదు. సాధారణంగా ఒకసారి దెబ్బతిన్న తర్వాత మరొకసారి కచ్చితంగా ఎవరైనా సరే కళ్ళు తెరుచుకుంటారు. కానీ శ్రీ లీలా మాత్రం మళ్లీ అదే తప్పు చేస్తూ అభిమానులను టెన్షన్లో పెట్టేసింది. మరి అసలు విషయం ఏమిటో ఇప్పుడు చూద్దాం.. కే రాఘవేంద్రరావు దర్శకత్వ పర్యవేక్షణలో పెళ్లి సందఆ అనే సినిమాతో హీరోయిన్గా తెలుగు తెరకు పరిచయమైంది శ్రీ లీల.. ఇండస్ట్రీలోకి వచ్చిన కొత్తలోనే ధమాకా సినిమాతో బ్లాక్ మాస్టర్ విజయాన్ని అందుకొని.. స్టార్ హీరోయిన్గా పేరు సొంతం చేసుకుంది. ఎంత వేగంగా అయితే స్టార్ స్టేటస్ లభించిందో.. అంతే స్పీడుగా బ్యాక్ టు బ్యాక్ డిజాస్టర్ సినిమాలు ఆమె ఖాతాలో పడ్డాయి. దీంతో శ్రీ లీల స్టోరీ సెలక్షన్ మీద, ఆమె యాక్టింగ్ మీద , క్యారెక్టర్ మీద పలు రకాల సెటైర్లు కూడా వినిపించాయి. ధమాకా సినిమాతో భారీ విజయాన్ని అందుకున్న ఈమెకు వరుసగా అవకాశాలు తలుపుతట్టాయి. అలా రామ్ పోతినేని తో స్కంద, బాలకృష్ణ హీరోగా నటించిన భగవంతు కేసరి సినిమాలో బాలయ్యకు కూతురుగా, మెగా మేనల్లుడు వైష్ణవ్ తేజ్ తో ఆదికేశవ, నితిన్ తో ఎక్స్ట్రా ఆర్డినరీ మ్యాన్, రాబిన్ హుడ్, మహేష్ బాబుతో గుంటూరు కారం, గాలి కిరీటి రెడ్డితో జూనియర్ ఇలా దాదాపు బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేస్తూ ప్రేక్షకుల ముందుకు వచ్చింది. అయితే ఇందులో భగవంత్ కేసరి, గుంటూరు కారం సినిమాలు మంచి విజయాన్ని అందుకున్నా.. ఈమె కెరియర్ కి పెద్దగా ఇంపాక్ట్ చూపించలేదు. చివరిగా వచ్చిన జూనియర్ సినిమాతో నైనా సక్సెస్ అందుకుంటుంది అని అభిమానులు ఎంతగానో ఎదురు చూశారు. ఇందులో 'వైరల్ వయ్యారి' పాట ఈమె నటనను ఊహించని రేంజ్ కు తీసుకెళ్లింది. కానీ ఈ సినిమా కూడా పెద్దగా ఈమెకు వర్కౌట్ కాలేదు. పైగా పుష్ప 2 లో స్పెషల్ సాంగ్ చేసింది. ంశ్రీబనీ ఖీవజీట – ఆ లిస్ట్ లోకి డార్లింగ్ కూడానా? ంటలవతీబితిబవఎవనిబి ఇప్పుడేమో రవితేజ తో మాస్ జాతర అంటూ ప్రేక్షకుల ముందుకు వస్తోంది. కానీ ఈ సినిమా హడావిడి కూడా పెద్దగా కనిపించడం లేదు. పైగా హిందీలో ఆషికీ 3 అంటూ అక్కడి ప్రేక్షకులను పలకరించడానికి వెళ్లిన ఈమె.. మొదట్లోనే ఎఫైర్ రూమర్స్ ఎదుర్కొంది. దీనికి తోడు ఆషికి 3పై కూడా అక్కడ పెద్దగా అంచనాలు ఉన్నట్టు కనిపించడం లేదు. ఇలాంటి సమయంలో ఇప్పుడు మళ్లీ తమిళంలో శివ కార్తికేయన్ తో పరాశక్తి సినిమాకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అంతేకాదు ఈ సినిమా తర్వాత మళ్లీ శివ కార్తికేయన్ హీరోగా సిబి చక్రవర్తి దర్శకత్వంలో నటించబోయే సినిమాలో కూడా చేయబోతున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. అసలే మదరాసి సినిమాతో డిజాస్టర్ ను మూటగట్టుకున్న శివ కార్తికేయన్.. ఇప్పుడు పరాశక్తితో రాబోతున్నారు. కనీసం ఈ సినిమా అయినా ఈమె కెరియర్ కు సక్సెస్ అందిస్తుందా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఒకప్పుడు కథలను సరిగ్గా ఎంచుకోక వరుసగా డిజాస్టర్ లను మూటగట్టుకున్న శ్రీ లీల.. ఇప్పుడు మళ్లీ అదే దారిలోనే వరుసగా బ్యాక్ టు బ్యాక్ సినిమాలను ప్రకటిస్తోంది. కనీసం ఇప్పటికైనా మంచి సబ్జెక్టును ఎంచుకుందా.. లేక మొదట్లో లాగే వరుస ఆఫర్లను అందుకొని డిజాస్టర్ లను మూటగట్టుకుంటుందా అనే విషయం తెలియాలి అంటే ఈ సినిమాలు తెరకెక్కే వరకు ఎదురు చూడాల్సిందే. మరి ఇప్పటికైనా అమ్మడు కాస్త ఆచితూచి అడుగు వేస్తే.. కెరియర్ ఉంటుందని.. లేకపోతే తిప్పలు తప్పవని అభిమానులు కూడా కామెంట్లు చేస్తున్నారు. మరి శ్రీ లీల నిర్ణయం ఎలా ఉందో తెలియాలి అంటే ఈ సినిమాలో ఫలితాలు తెలియాల్సిందే.




# 2025 రికార్డు పవన్‌దా, బాలయ్యదా?



ఒకప్పుడు ఇండస్ట్రీ రికార్డుల వేటలో ముందుండేవాడు పవన్ కళ్యాణ్. ఖుషి, గబ్బర్ సింగ్, అత్తారింటికి దారేది చిత్రాలు వసూళ్ల మోత మోగించాయి. చివరగా 2013లో 'అత్తారింటికి దారేది'తో అప్పటిదాకా ఉన్న ఇండస్ట్రీ హిట్ రికార్డును పవన్ బద్దలు కొట్టాడు. ఐతే తర్వాత ఆయనకు సినిమాల మీద ఫోకస్ తగ్గిపోయింది. రాజకీయాల్లో బిజీ అయి మొక్కుబడిగా సినిమాలు చేశాడు. అదే సమయంలో 'బాహుబలి' తర్వాత తెలుగు సినిమా రేంజ్ మారిపోయింది. మిగతా ప్రభాస్, అల్లు అర్జున్, జూనియర్ ఎన్టీఆర్, రామ్ చరణ్ లాంటి తర్వాతి తరం హీరోలు ఆయన్ని దాటి ముందుకు వెళ్లిపోయారు. పాన్ ఇండియా స్థాయిలో ఫాలోయింగ్, మార్కెట్ సంపాదించారు. ఇప్పుడు పవన్ రికార్డుల్లో పోటీ పడే స్థాయిలో లేడన్నది వాస్తవం. ఆయన సినిమాలకే పరిమితమై, తన పొటెన్షియాలిటీకి తగ్గట్లుగా సినిమాలు చేస్తూ ఉంటే వేరే విషయం. కానీ పవన్ ఆ స్థితిలో లేడు. అసలు పవన్ ఇకపై సినిమాలు చేయడమే కష్టంగా కనిపిస్తోంది. ఐతే కెరీర్ చివరి దశలో 'ఓజీ'తో అభిమానులను మురిపించాడు పవన్. ఈ సినిమా ఫ్యాన్ మూమెంట్స్, ఎలివేషన్లతో అభిమానులను ఉర్రూతలూగించడమే కాక.. కలెక్షన్ల పరంగా వారు తలెత్తుకునేలా చేసింది. పవన్ కెరీర్లో ఇదే తొలి రూ.100 కోట్ల షేర్ మూవీ కావడం విశేషం. ఆల్రెడీ రూ.150 కోట్ల షేర్ మార్కును కూడా దాటేసింది. గ్రాస్ వసూళ్లలో పవన్ తొలిసారి రూ.300 క్లబ్బును కూడా అందుకున్నాడు. ప్రస్తుతానికి ఈ ఏడాదికి 'ఓజీ'నే ఇండస్ట్రీ హిట్. సంక్రాంతికి వెంకీ మూవీ 'సంక్రాంతికి వస్తున్నాం' రూ.300 కోట్లతో నెలకొల్పిన రికార్డును 'ఓజీ' బద్దలు కొట్టింది. కాబట్టి పవన్ ఓవరాల్ రికార్డులను బద్దలు కొట్టకపోయినా.. 2025కి హైయెస్ట్ గ్రాసర్ రికార్డును ఖాతాలో వేసుకున్నాడు. కానీ ఈ రికార్డు పవన్ పేరిటే ఉంటుందా లేదా అన్నది బాలయ్య చేతుల్లో ఉంది. ఆయన కొత్త సినిమా 'అఖండ-2' డిసెంబరు 5న రిలీజ్ కానుంది. ఈ ఏడాది మిగిలిన రెండున్నర నెలల్లో రాబోయే ఏకైకా భారీ చిత్రం అదే. పాన్ ఇండియా స్థాయిలో పెద్ద స్థాయిలో సినిమాను రిలీజ్ చేయబోతున్నారు. ఈ సినిమా అంచనాలకు తగ్గట్లు ఉండి, పాన్ ఇండియా స్థాయిలోనూ ప్రభావం చూపిస్తే 'ఓజీ' కలెక్షన్లను అధిగమించే అవకాశముంది. బాలయ్య 2025 హైయెస్ట్ గ్రాసర్ రికార్డును చేజిక్కించుకుంటాడు. లేదంటే అది పవన్ పేరిటే ఉంటుంది.




# ఆ లిస్ట్ లోకి డార్లింగ్ కూడానా?



ఇండియన్ సినిమాలో ప్రస్తుతం సీక్వెల్స్, ప్రీక్వెల్స్ బాగా ఎక్కువైపోతున్నాయి. ముందు ఒక సినిమాగా మొదలవడం, తర్వాత కథ పెద్దదైందని, మొత్తం కథను ఒకే సినిమాలో చెప్పలేకపోతున్నామని, దాన్ని రెండు భాగాలుగా తీసుకురావడం ట్రెండ్ గా మారింది. సీక్వెల్స్ కథలు ఈ కారణంతో ఎక్కువగా వస్తుంటే, ఏదైనా సినిమా రిలీజయ్యాక అది బావుండి, దానికి సీక్వెల్ ఆప్షన్ లేకపోతే ప్రీక్వెల్ ను ప్లాన్ చేస్తున్నారు దర్శకనిర్మాతలు. కాంతారకు ప్రీక్వెల్ గా వచ్చిన కాంతార1 రీసెంట్ గా వచ్చిన కాంతార చాప్టర్1 ఆ కోవలోకే వస్తుంది. 2022లో వచ్చిన కాంతార బ్లాక్ బస్టర్ కావడంతో ఆ సినిమాకు ప్రీక్వెల్ కాంతార1 ను తీసి ఈ మూవీతో మరో సక్సెస్ ను అందుకున్నారు రిషబ్ శెట్టి. మొన్నామధ్య కోలీవుడ్ స్టార్ హీరో చియాన్ విక్రమ్ అయితే ఓ అడుగు ముందుకేసి వీరధీర శూరన్2 అనే సినిమాను చేసి, ఆ సినిమా తర్వాత మొదటి భాగాన్ని చేస్తానని చెప్పి అందరినీ ఆశ్చర్యపరచగా, వీర ధీర శూరన్2 ఫ్లాపవడంతో ఆ ప్రీక్వెల్ గురించి మళ్లీ ఎలాంటి వార్త బయటకు రాలేదు. ఫౌజీకి ప్రీక్వెల్ అయితే ఇప్పుడు ఈ ప్రీక్వెల్ లిస్ట్ లోకి మరో మూవీ రాబోతున్నట్టు టాక్ వినిపిస్తోంది. ఇప్పటికే బాహుబలి1, బాహుబలి2 చేసిన ప్రభాస్ సలార్2, కల్కి2 రూపంలో సీక్వెల్ సినిమాలను లైన్ లో పెట్టగా, ఇప్పుడు ఓ ప్రీక్వెల్ సినిమాను కూడా ఆ లిస్ట్ లోకి చేర్చనున్నట్టు తెలుస్తోంది. హను రాఘవపూడి దర్శకత్వంలో ప్రభాస్ చేస్తున్న ఫౌజీ అనే పీరియాడిక్ డ్రామాను ఓ సిరీస్ గా తీసుకెళ్లాలని మేకర్స్ భావిస్తున్నారట. 60% షూటింగ్ పూర్తి అందులో భాగంగానే ఈ సినిమాకు ప్రీక్వెల్ చేయాలని ప్లాన్ వేస్తున్నారని తెలుస్తోంది. అదే నిజమైతే ప్రభాస్ ఫ్యాన్స్ కు పండగనే చెప్పాలి. ఇప్పటికే ఫౌజీ సినిమా షూటింగ్ 60% పూర్తవగా, మరో 35 రోజులు ప్రభాస్ డేట్స్ అడ్జస్ట్ చేస్తే మిగిలిన సినిమా కూడా పూర్తవుతుందని తెలుస్తోంది. దేశ భక్తి, యుద్ధం, త్యాగం అనే అంశాల చుట్టూ తిరిగే ఈ కథ, రెండో ప్రపంచ యుద్ధ నేపథ్యం ఆధారంగా తెరకెక్కుతుండగా, మైత్రీ మూవీ మేకర్స్ భారీ బడ్జెట్ తో ఫౌజీని నిర్మిస్తోంది. అయితే ఇప్పటికే పలు సినిమాలు చేయాల్సిన ప్రభాస్, ఒకవేళ నిజంగా ఫౌజీకి ప్రీక్వెల్ ఉన్నా కూడా ఆ సినిమా రావడానికి చాలానే టైమ్ పడుతుంది.




Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal, RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**